


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 19 జూలై 2025 15 పేజీలు


# ప్రమాదాలకు బ్రేకులు..


# ట్రాఫిక్ ఉల్లంఘనలపై కరీంనగర్ పోలీసుల చర్యలు



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

- కరీంనగర్‌లో ట్రాఫిక్ నియంత్రణకు సీసీటీవీల పటిష్ఠ నజర్
- 769 సీసీ కెమెరాల కీలక పాత్ర
 నిబంధనలు దాటితే చర్యలే..
- స్మార్ట్ సిటీలో స్మార్ట్ నిబంధనలు చట్టాన్ని ధిక్కరించినవారికి చలాన్ల వర్షం
- సాంకేతికతంతో  కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల కొత్త దృక్కోణం
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్ష లేదు: పోలీస్ కమిషనర్

2లో



## మున్నూరు కాపులు

# రాజకీయంగా ఎదగాలి

### - ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాబా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపు కులస్తులు వెనుకబడిపోయారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో శుక్రవారం మున్నూరు కాపు జిల్లా కమిటి ఆద్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు.  మున్నూరు కాపు ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎసిబి దాడులు (మిగతా 2లో)




## పాఠశాలల నిర్మాణ పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం దశలోని పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం  జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వశ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ (మిగతా 2లో)



# మైనర్ బాలికపై అఘాయిత్యం

### - నిందితుడు పరార్

**సూర్య తిమ్మాపూర్**

బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సంపంగి ప్రేమ్ కుమార్ అనే యువకుడు, మైనర్ బాలికను కాలేజీకి తీసుకెళ్తానని మోసపూరితంగా తన ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని, అలుగునూర్ శివారులోని కెనాల్ పక్కనున్న పొదల్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను బండరాయితో కొట్టి హత్య చేయడానికి (మిగతా 2లో)



# ప్రమాదాలకు బ్రేకులు..
# ట్రాఫిక్ ఉల్లంఘనలపై కరీంనగర్ పోలీసుల కఠిన చర్యలు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**
కరీంనగర్ నగరాన్ని మరింత సురక్షితంగా, శాంతియుతంగా మార్చే దిశగా కీలక చర్యలకు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ శ్రీకారం చుట్టింది. రోడ్డు ప్రమాదాలను నివారించడం తోపాటు, ట్రాఫిక్ క్రమశిక్షణను బలోపేతం చేయాలన్న దృఢ సంకల్పంతో, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేసిన అత్యాధునిక 769 సీసీటీవీ కెమెరాలను జూన్ 27, 2025 నుంచి పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఒక కీలక ప్రకటన చేస్తూ, సీసీటీవీల ద్వారా నగరంలోని ముఖ్యమైన ట్రాఫిక్ కూడళ్లు, రహదారులపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని, ఎవరు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా కనుమరుగవ్వలేరని స్పష్టం చేశారు. సాంకేతిక ఆధారాలతో, నిరూపణకు అవసరమైన అన్ని ఆధారాలు సిద్ధంగా ఉండటం వల్ల చట్టపరంగా కూడా ఈ చర్యలు బలంగా నిలుస్తాయన్నారు.



### ప్రధాన ఉల్లంఘనలు - కఠిన చర్యలు

- ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినవారిపై పోలీసు శాఖ నిర్మాంతపరిచే స్థాయిలో చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా:
- ట్రిపుల్ రైడింగ్ 8,808 కేసులు రూ. 1.05 కోట్లు జరిమానా
- సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ 3,437 కేసులు రూ. 3.43 లక్షల జరిమానా
- సెల్‌ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ 251 కేసులు రూ. 2.51 లక్షల జరిమానా
- రాంగ్ రూట్ డ్రైవింగ్ 418 కేసులు రూ. 83,600 జరిమానా
- హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ (మొదటి రోజు) 955 కేసులు రూ. 95,500 జరిమానా

ఇప్పటికే మొత్తం 13,869 కేసులు నమోదు కాగా, రూ. 1,13,43,400 జరిమానాలు వసూలు చేయడం గమనార్హం.

### జనం కోసం భద్రత దృష్టితో చర్యలు

ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలపై ఒత్తిడి తేవడమో, జరిమానాల రూపంలో ఆదాయం ఆర్జించడమో కాదని, నగర ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. "ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే, రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి, ప్రజల జీవితం మున్మాట్టికీ సురక్షితంగా మారుతుంది" అని పేర్కొన్నారు.

### అత్యాధునిక పరికరాలు నాణ్యమైన పర్యవేక్షణ

ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతికత వినియోగానికి కరీంనగర్ పోలీసులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ సీసీటీవీలు కేవలం చిత్రీకరణకే కాకుండా, ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) టెక్నాలజీ ద్వారా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించగలవు. ఇది చలాన్లను వేగంగా జారీ చేసే వ్యవస్థను మరింత బలంగా, సమర్థవంతంగా మలుస్తోంది.

### రాబోయే రోజులలో మరిన్ని చర్యలు

ప్రస్తుతం హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, అతివేగం వంటి అంశాలపై పూర్తిస్థాయి జరిమానాలు విధించడం జరగనప్పటికీ, త్వరలోనే ఇతర విభాగాల సమన్వయంతో ఈ చర్యలు కూడా ప్రారంభిస్తామని కమిషనర్ పేర్కొన్నారు. "కేవలం జరిమానాలతో కాకుండా, ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై అవగాహన పెంచడం మాకు ముఖ్యంగా నిలుస్తోంది" అన్నారు.

### పోలీసుల కృషికి ప్రజల మద్దతు అవసరం

ఈ చర్యల్లో సాంకేతిక విభాగం నుంచి ఫీల్డ్ స్టాఫ్ వరకు ప్రతీ ఒక్కరు ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నారు. ప్రజల సహకారం, పోలీసుల కృషి కలిసి ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టంగా మలుస్తాయని ఆశిస్తున్నారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

*(మొదటి పేజీ తరువాయి)*

చేపడుతున్నారన్నారు. జెల్లో పెడుతున్నారని అన్నారు. మున్నూరు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీయాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలుపు నిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం మున్నూరు కాపు కులగనన చే పట్టాలి, మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని, మున్నూరు కాపు అధికారులపై దాడులు ఆపాలని, కాచిగూడ పరిధిలో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహాన్ని ప్రభుత్వ అదీనం నుండి తీసివేసి ట్రస్ట్ కు అప్పగించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్ వెంకట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్ పురుమళ్ళ శ్రీనివాస్ బొమ్మ రాత్రి రాజేశం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నియోజవర్గ కోఆర్డినేటర్ మడ్డపల్లి శ్రీనివాస్ గంప వెంకన్న పొనుగంటి మల్లయ్య గాజుల వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఇన్చార్జులు ముప్పిడి సునీల్ సత్తినేని శ్రీనివాస్ బొల్లం లింగమూర్తి దామెరకొండ సంతోష్ బండి దీపక్ ప్రశాంత్ మున్నూరు కాపు ఎంపీటీసీఎల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ అడ్వకేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాయకులు గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఊషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.మడిపల్లి, ఊషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి సిరిమల్ల మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రయత్నించినట్టు ఎల్ఎండీ కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు పరారీలో ఉండగా, తిమ్మాపూర్ సీఐ బృందాలుగా తన సిబ్బందిని విభజించి అతని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



# మహిళా సమస్యల పరిష్కార వేదిక "శుక్రవారం సభ"

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్**

శుక్రవారం సభ వేదికగా మహిళలకు కావలసిన అన్ని రకాల సహాయం, సమాచారం ఇస్తున్నామని, వారి సమస్యకు పరిష్కార మార్గం చూపుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలు వారికి ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను అధికారులు తెలియజేస్తారని అన్నారు. మహిళలకు ఉన్న ప్రభుత్వ పథకాల గురించి కూడా విషయాలను ఇక్కడ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు శుక్రవారం సభలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు. ప్రతి నెలా బిపి, షుగర్ మాత్రలు అవసరమయ్యేవారు శుక్రవారం సభలో ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపులో ఉచితంగా పొందవచ్చని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 40 రకాల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం అంగన్వాడి చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జోన్‌లో రీజనల్ సమీక్షా సమావేశం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్, డా.బి.ఆర్.అంబేద్కర్ బస్ స్టేషన్ సమావేశ మందిరంలో, జోన్‌కు చెందిన ఐదు రీజియన్ల రీజనల్ మేనేజర్లు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రీజియన్ల త్రైమాసిక పనితీరు, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పర్యాటక టూర్ ప్యాకేజీలపై ప్రయాణీకుల స్పందనపై చర్చ జరిగింది.కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్ రీజియన్ల అధికారులు పాల్గొన్నారు. కరీంనగర్ జోన్ నుండి డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎ.విలాస్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పి.స్వప్న కుమారి, వర్క్స్ మేనేజర్ ఎస్.ప్రణీత్ హాజరయ్యారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె.యుగంధర్ రెడ్డి, కార్యాలయ సూపర్వైజర్ బోయేజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఇందిరా మహిళా శక్తితో మహిళలకు ఆర్థిక ప్రగతి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా డీఆర్డీఓ శేషాద్రి**

**- జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు**

**- రుణాలు, ప్రమాద, లోన్ బీమా చెక్కులు పంపిణీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థి కంగా ప్రగతి సాధిస్తున్నారని డీఆర్డీఓ శేషాద్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, సిరిసిల్ల నియోజక వర్గం పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు, జిల్లా సమాఖ్య, ఆయా మండలాల సమాఖ్య బాధ్యులు, వీఓలు హాజరయ్యారు. ముందుగా వివిధ మహిళా సంఘాల వీఓల విజయాలను, తమ సంఘం ప్రగతిని వివరించారు. ఈ సంద ర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడారు. మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళ లను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీ హెచ్ సీ లు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలకు ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,ధాన్యం సేకరించగా 1 కోటి 6 లక్షలు కమిషన్ వచ్చిందని తెలిపారు. 46037 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు కుట్టిస్తే 48 లక్షల ఛార్జీలు చెల్లించామని వెల్లడించారు. నియోజకవర్గం లోని 4250 సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించడంతో 5 కోట్ల 90 లక్షల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించిందని వెల్లడించారు. రుణాలు చెల్లించడంలో జిల్లా రాష్ట్రం లో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలతో జాతీయ పతకానికి ఎంపిక అయిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథ కాలు అమలు చేస్తుందని వివరించారు. ఉచిత బస్సు, విద్యుత్, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్ అంద జేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి ఎదుగుతున్నారని వివరించారు.





**- రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికతో...**

రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు దాదాపు 23 ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, పలు పెట్రోల్ బంక్‌లు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో త్వరలో సోలార్ ప్లాంట్లు ప్రారంభించనున్నట్లు వివరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు, వ్యాపారాల నిర్వ హణ, స్కూల్ యూనిఫాంలు తదితర రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళా సంఘాల సభ్యు లను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. పలు సంఘాలకు రుణాలు, లోన్, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, సబేరా బేగం, కొమిరిశెట్టి విజయ, రాణి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, అడిషనల్ డీఆర్డీఓ సీ హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన అడక్ కమిటీ ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎన్నికల్లో సభ్యుల మనోభావాలకు వ్యతిరేకం గా,సంఘం బైలాకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధం గా కొందరు బడా పెద్ద మనుషులు వారి స్వార్థం కోసం సామాన్య సభ్యులు ఎన్నికలలో నిలబడకుండా చేయాలనే ఒక దురుద్దేశంతో నామినేషన్ల ఫీజు పెంచడం జరిగిందని పద్మశాలి కుల బాంధవులు ఆరోపించారు. ఈ వ్యతి రేక ధోరణి మార్చుకొమ్మనీ చూచించిన పెడచెవిన పెట్టి మాకు నచ్చిన విధంగానే ఎన్నికలకు పోదామని ఉద్దేశంతో ఫీజు తగ్గించడం కుదరదని కరాకండిగా చెప్పడం వారి అహంకార ధోరణి వ్యక్తమౌతుంది కావున పట్టణంలోని పద్మశాలి సభ్యులు ఆలోచించి ఇప్పుడు ఉన్న సంఘం పెద్దల సంఘంగా భావించాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో మన ఔన్నత్యాన్ని



గొప్పతనాన్ని ఐకమత్యాన్ని చాటే విధంగా మరొక సంఘం నిర్మితం కావల సిన అవసరం ఉందనీ భావించడం జరిగిందన్నారు. ఈ దిశగా సంఘ ఏర్పా టు కోసం ఆడహాక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆడహాక్ కమిటీ కన్వీనర్‌గా కుసుమ విష్ణు ప్రసాద్, కో కన్వీనర్ గా రిక్కమల్లె మనోజ్ కుమార్, సభ్యులుగా చిమ్మని ప్రకాష్,కొండ ప్రతాప్, గుడ్ల విష్ణు, గుజ్జే శివరామ్,ఏలూరు చంద్రకాంత్, గాజర్ల సమ్మయ్య, రాపల్లి రమేష్, తడుక భాను, వెంగళ రవి, వెంగళ వెంకటేశంలను ఎన్నుకున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం అక్కడ వద్దంటూ కూల్చేసిన అధికారులు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని అలుమగల చెరువు వద్ద మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం కొరకు నిర్మిస్తున్న గద్దెను శుక్రవారం ఇరిగేషన్ అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహా విష్కరణ చెయాలని జయశంకర్ గద్దె నిర్మాణ పనులు చేస్తున్నారు. అలమగల చెరువు వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని పెట్టవద్దని ఈ స్థలం ఏఫ్టీఎల్ పరిధిలో ఉంటుందని ఇరిగేషన్ డిఈ నర్సింగ్ నిర్మా ణంలో ఉన్న గద్దెను జెసిబితో కూల్చివేశారు. అక్కడికి చేరుకున్న విశ్వబ్రా హ్మణ సంఘ సభ్యులు రోడ్డుపై బైఠయించి ఆందోళన చేపట్టారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. గద్దె కూల్చిన చోటే విగ్రహం ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. వీరికి మద్దతుగా బిజెపి, బిఆర్ఎస్, టీడీపీ నాయకులు మద్దతు పలికారు.

## రైతులకు పోడు భూముల పట్టాలను అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఇచ్చినటువంటి పోడు భూముల పట్టాలను గత టిఆర్ ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని అట్టి భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. గతంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ,భుడిదికుంట, నాంపల్లి పల్లగుట్ట, మర్రిపెల్లి, ఇల్లం తకుంట ప్రాంతాలలో ఇచ్చినటువంటి పట్టాలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలను రద్దు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దానిపై విచారణ జరిపి రైతులకు పోడు పట్టాలను అందించాలని కోరారు. అదేవిధంగా మరిమడ్ల కొండంచర్లలో 80 ఎకరాల పోడు భూములకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని,రైతులకు ఎరువులు, క్రిమిసంహారకాలను సబ్సిడీపై అందించాలని,రైతు రుణమాఫీని పూర్తి స్థాయిలో అందించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాములు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- రెండు లక్షల 30 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే**

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం కోరేం గ్రామానికి చెంది న నర్సింగోజు నర్సవ్వ అనే బాధితురాలికి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి(CMRF)నుండి రెండు లక్షల ముప్పై వేల(2,30,000/-) రూపాయిల చెక్కును బాధితు రాలికి అందచేసారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుస రవీందర్, మాజీ ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు కొలుపుల ప్రవీణ్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

**సూర్య,ఎల్లారెడ్డిపేట**

గత మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనతో ఎల్లారెడ్డిపేట మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే మండలంలోని బొప్పాపూర్ గ్రామా నికి చెందిన వరుస దేవానందం(62) గత కొన్ని సంవత్సరాల నుండి మోకాళ్ళ నొప్పితో బాధపడుతూ వ్యవసాయ పనులు చేయలేకపోతున్నాడు. ఇట్టి విషయాన్ని తన కుటుంబ సభ్యులకు తరచూ చెప్పుకుంటూ బాధపడే వాడని బంధువులు తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 15వ తేదీన తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మందు సేవించగా, గమనించిన స్థానికులు వెంటనే ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలిం చారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మరణించాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి తెలిపారు.

## ఆర్చరీలో ఎంపికపై హరీష్‌కు చిరు సత్కారం


**సూర్య సిరిసిల్ల టౌన్**



నేషనల్ ఇన్సి ట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌కి రాజన్న సిరిసిల్లకి చెందిన హరీశ్ ఆర్చరీ విభాగంలో ఎంపి కయ్యారు. ఆర్చరీ లో ఇండియా మొత్తంగా 200 మంది రెగ్యులర్ ఎన్ఐఎస్ ఇంటర్వ్యూకి హాజరవ్వగా 63వ బ్యాచ్‌లో 30 మందిని ఎంపిక చేయడం జరిగింది. అందులో రాజన్న సిరిసిల్ల జిల్లా నాగారం గ్రామానికి చెందిన బుర్రవేణి హరీష్ ఎంపిక కావడం గర్వకారణమని రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడా అధికారి అ.రాందాస్,వాలీబాల్ అసోయేషన్ జిల్లా అధ్యకులు సిచ్.శ్రీ కుమారావులు శుక్రవారం రోజున అకాడమీలో శాలువతో సత్కరించారు. ఈ సత్కారంలో ఎస్ ఏటిజి కోచ్ గుర్రం సంపత్ గౌడ్, ఎమ్.జగన్మోహన్, కబడ్డీ కోచ్ ప్రశాంత్, కేర్ టేకర్ బి.శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ రామలినాయక్ పార్టీ కార్యకర్తల తో కలిసి 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పథకం కుటుంబాలకు ఉపయోగకరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజల్ లాల్ నాయక్, రాకేష్ గౌడ్, సంతోష్ నాయక్, నాగరాజు, రవి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తిరుపతి, ఆర్ ఐ శివ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 19 జూలై 2025




### కట్లకుంట, తాంబబర్రావుపేట్

## తార్రోడును పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో పిఎంజివై పథకం ద్వారా హై లెవెల్ బ్రిడ్జి, చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట వరకు, కట్లకుంట నుండి తొంబర్ రావు పేట్ వరకు తారురోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి బ్రిడ్జి మరియు వివిధ గ్రామాలకు వెళ్ళుటకు రోడ్ల పనులను నడుస్తున్నందున ప్రజలకు, ఎలాంటి జంతువులకు హాని జరగకుండా జాగ్రత్తగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సం



బంధిత అధికారులకు ఆదేశించారు. నాణ్యత పరిమాణాలు పాటించాలి అధికారులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామీణ యోజన పథకం ద్వారా చిన్న మెట్పల్లి గ్రామంలోని హై లెవెల్ బ్రిడ్జ్, చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట వరకు, కట్లకుంట నుండి తొంభరావుపేట వరకు జరుగుతున్న తారు రోడ్డు పనులను వేగవంత పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట, కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, ఈపిఆర్ఓ లక్ష్మణరావు మండల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంక్షేమ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే

### - పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలను అమలు చేసిందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మున్సిపల్ అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఇండ్లను,ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, షాకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్, రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్, కట్ల నర్సయ్య, వాసం దిలీప్, మచ్చ శేఖర్, సంతోష్ , జనార్ధన్, సందెలరాజేష్, గణేష్, సాయి, శివ, రాజేష్, రాజారెడ్డి,నవీన్,షాబీర్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్నలో యూరియా వాడకం పైన అవగాహన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామంలో మొక్కజొన్న పంటని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పరిశీలించడం జరిగింది. ఇబ్రహీంపట్నం మండలంలో ప్రస్తుత వాన కాలంలో 8600 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు అవుతుంది. మొక్క జొన్న ప్రస్తుతం శాఖీయ దశలో, కొన్ని కొన్నిచోట్ల జల్లు పెట్టే దశలో ఉంది. అయితే రైతులు యూరియాని విచక్షణ రహితంగా అధిక మోతాదులో ఎకరానికి 5-7 బస్తాలు వాడుతున్నారని.. వాస్తవానికి ఎకరానికి మూడు లేదా మూడున్నర బస్తాలు మాత్రమే వాడాలి అని సూచించడం జరిగింది. ఇలా అధికంగా యూరియా వాడటం వలన రైతులు వేసిన యూరియాలో కేవలం 30% మాత్రమే మొక్క తీసుకుంటుంది మిగతా మొత్తం ఆవిరి రూపంలో కామ నేలలు నిక్షిప్తం అయిపోతుంది. మండలంలో అధిక శాతం రైతులు వానాకాలం మొక్క జొన్న తర్వాత యాసంగీలో కూడా మొక్కజొన్న పంటని సాగు చేస్తున్నారు. ఇలా ప్రతిసారి మొక్కజొన్నకి అధిక మోతాదులో ఎరువులు అందించడం వలన పెట్టుబడి పెరగడంతో పాటు నేల రసాయనాలు నిక్షిప్తమై విషపూరితంగా మారుతుంది. అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులు కూడా అధికంగా వాడుతున్నారు. దీనివల్ల నేలలో నత్రజని, బాసర స్థాయిలు పెరిగిపోయి మొక్కకి అవసరమైన ఇతర సూక్ష్మ పోషకాల లోపం ఏర్పడుతుంది. తద్వారా పంటలు దిగుబడి రానున్న రోజులలో క్రమేపి తగ్గుతుంది.కావున రైతులు మొక్కజొన్నకి ఎకరానికి మూడు బస్తాలు మాత్రమే వాడాలి అని సూచించడం జరిగింది. యూరియా మోతాదుని తగ్గించుకోవడానికి ప్రత్యామ్నాయంగా నానో యూరియాని వాడాలి, సేంద్రియ ఎరువులను వాడడం, పంట మార్పిడి పప్పు జాతి పంటలు అయినటువంటి సోయాబీన్ పెసర మినుము వంటి పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని సూచించడం జరిగింది తద్వారా మొక్కజొన్నను ఆశించి కత్తెర పురుగు మరియు ఇతర పురుగులు వ్యాధులు తర్వాత పంటకి రాకుండా అధిక దిగుబడులు సాధించవచ్చు అని సూచించడం జరిగింది.

## ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి

**- జగిత్యాల పట్టణ ఎస్సై సుప్రియ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని జగిత్యాల పట్టణ ఎస్ఐ సుప్రియ అన్నారు. జగిత్యాల నవ్య బాలికల జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థినిలు జూనియర్లకు స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై సుప్రియ మాట్లాడుతూ విద్యార్థినిలు సమాజంలో జరిగే అరాచకాల పట్ల ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించాలని తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి తన తండ్రి కోరిక మేరకు పట్టుదలతో చదివి మొదటి ప్రయత్నంలోనే పోలీసు శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక అయ్యానని పేర్కొన్నారు. అయినను తాను ఇంకా మంచి స్థానానికి వెళ్లేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతానని, విద్యార్థినిలు కూడా తమ లక్ష్యాలను ఉన్నతంగా ఏర్పరచుకొని వాటి సాధనకు ముందుగా ఒక్కో విజయాన్ని సాధిస్తూ అంతిమ లక్ష్యం వైపు వెళ్లాలని పది మందికి ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి మార్కులు, ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సీటు సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

**- జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రయాణికుల పట్ల సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన సూచించారు. ఆర్టీసీ అధికారులు గురువారం మర్యాద దినోత్సవాన్ని జగిత్యాల కొత్త బస్ స్టాండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రయాణికులకు పుష్పాలు అందించి బస్సులోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న మహిళలకు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, ఎస్టీఏ శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్ బిఆర్ రావు, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి సమస్యను పరిష్కరిస్తా

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని పార్క్ గల్లి సమస్యను పరిష్కరిస్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. చినుకు పాడితే చాలు చిత్తడి అవుతున్న పార్కు దారి సమస్యను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన సమస్యను స్వయంగా పరిశీలించారు. పార్క్ దారికి కావలిసిన తగు నిధులు సమకూర్చే విదంగా చొరవ తీసుకుని సమస్య పరిష్కరించే విదంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్థానికులకు హామీ ఇచ్చారు.

## గురుకుల కస్తూర్బా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలను అలాగే తాటి పెల్లి గ్రామంలో గురుకుల పాఠశాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లత హాస్టల్‌లో మెస్, వంటగది, కూరగాయలు తదితర వస్తువులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు మెను ప్రకారం అన్ని అందుతున్నాయని లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజన్ కాబట్టి శుభ్రంగా వుండాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వసంత, ఆర్ఐ తిరుపతి గురుకుల కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ టి. మానస, వసంత పాల్గొన్నారు.

## పంటలపై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలో ఆయిల్ పామ్, మక్కా పంట వరి నారు, జగిత్యాల జిల్లా వ్యవసాయ అధి కారి వి. భాస్కర్, శుక్రవారం పరిశీలించారు. అనంతరం అంబరి పేట గ్రామంలో తాటికొండ వెంక టేశ్వర్ రావు ఆయిల్ పామ్ తోట పరిశీలించి అంతర, పంటల సాగు గురించి వరిలో వేదజల్లుడు పద్ధతి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఓ కమల్ల మహేష్, ఏఈఓలు సందీప్, మౌనిక లావణ్య రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

**జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు 19 శనివారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 19 జూలై 2025 5


# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం..

## - గ్రామాల అభివృద్ధికి పకడ్బంది చర్యలు - గత పాలకులు పేద ప్రజలను నట్టేట ముంచారు

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని కాపులపల్లి కనగర్తి గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని, ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు, అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని, గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన పాపాన



గత ప్రభు త్వం పోలేదని ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజ కవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్‌ను అందించిన ఘనత మనదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నీరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80%పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు. గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతు లను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొప్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ అప్డేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆధార్ అప్డేషన్ కోసం ఆగస్టు 5 నుచి 8 వరకు సమీకృత కలెక్టరేట్లో క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం తెలిపారు.నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్‌తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్, తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్‌తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్, 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటోతో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు.ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఆధార్ సేవలు అవసరమున్న ప్రతి ఒక్కరు క్యాంపును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## బొక్కల వాగు ప్రహరీ గోడపై ఇనుప కంచె ఏర్పాటు చేయాలి

**- మంథని బిజెపి నాయకుల డిమాండ్**

**సూర్య మంథని**

మంథని బొక్కల వాగు ప్రహరీ గోడపై ఇనుపకంచె ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంథని నడి ఒడ్డున గల బొక్కల వాగుకి ప్రహరీ గోడ నిర్మించడం జరిగింది. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ ప్రహరీ గోడపై ఇప్పటి వరకు ఇరిగేషన్ అధికారుల కంచె ఏర్పాటు చేయలేదు. ప్రహరీ గోడపై కంచ లేకపోవడం వల్ల గతంలో ఇద్దరు యువకులు ఆ గోడపై కూర్చుని అదుపుతప్పి పడిపోయి మరణించడం జరిగింది. మరి ఇంత జరిగినా అధికారుల్లో ఏమాత్రం చలనం లేదని బిజెపి నాయకులు అన్నారు. మందు బాబులకు ఈ ప్రహరీగోడ అడ్డాగా



మారిందన్నారు. దీనివల్ల పక్కనే ఉన్న రోడ్డుపై నడిచే ప్రయాణికుల కు, వాకర్స్‌కి, ఆ పక్కనే లేడీస్ హాస్టల్ ఉండడం వల్ల అందులో ఉంటున్న అమ్మాయిలకు ఇది చాలా అసౌకర్యంగా ఉంటుందని అన్నారు. మరో దుర్ఘటన జరగక ముందే నాయకులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈగోడపై కంచె ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు సబ్బని సంతోష్, పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు శ్రీరామోజు లక్ష్మణ్, దాసరి శ్రావణ్, బొల్లంపల్లి లక్ష్మణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, నాయకులు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎసిపి తండ్రి దుర్మరణం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మంచిర్యాల జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పెద్దపెల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గజ్జి కృష్ణ తండ్రి గజ్జి ఐలయ్య మృతి చెందిన విషాదకర సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పాత మంచిర్యాల జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఐలయ్యను అతివేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఏసిపి తండ్రి మరణ వార్త తెలుసు కున్న పెద్దపెల్లికి చెందిన పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పట్టణ సుందరీకరణకు సహకరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణాన్ని సుందరీకరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలో రెండు కోట్ల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పెద్దపెల్లి పట్టణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రహదారులు, డ్రైనేజీలను మరింత మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మాజీ వార్డ్ ఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన స్వామి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కందునూరి స్వామి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి అంబర్ కిషోర్ ఝా శుక్రవారం పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతితో విధుల పట్ల బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు. బాధ్యతలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అదించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని పదోన్నతులు పొందాలని ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పదోన్నతి పొందిన స్వామికి పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## హెడ్ కానిస్టేబుల్‌గా కృష్ణంరాజుకు పదోన్నతి

**సూర్య సెంటినరీ కాలనీ**





రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ పంజాల కృష్ణంరాజుకు శుక్రవారం హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. 2009 బ్యాచ్‌కు చెందిన కృష్ణంరాజు రామగుండం కమిషనరేట్‌లో సీ.సీ. ఆర్.బీలో విధులు నిర్వహిస్తున్నాడు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ బ్యాడ్జ్ పెట్టి అభినందనలు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన కృష్ణంరాజును ములుగు జిల్లాకు బదిలీ చేశారు. సిఐ గడిగప్పుల సతీష్ అభినందించారు.

## అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు నూతన తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీకోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల అవసరాల గురించి హెచ్ఎం ఈర్ల సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలను పంపించాల్సిందిగా సంబంధిత ఏఈని కోరారు. ఈసారి ఎఫ్ఎల్ఎన్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రరావు, పీఆర్ ఏఈ పవన్, ఎంపిఓ అరిఫ్ హుస్సేన్, గ్రామ కార్యదర్శి షాయాబొద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, కొనుకటి శ్రీవాణి, బండారి స్రవంతి, ఇతర అధికారులు, పలువురు పాల్గొన్నారు.

# బోధన, పరిశీలన క్రమశిక్షణతోనే విద్యా వికాసం

## - ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నిపుణులైన, అనుభవజ్ఞులైన ప్రభుత్వ అధ్యాపకులచే అందుకునే బోధన, నేర్చుకున్న విషయాలను పరిశీలిస్తూ, క్రమం తప్పకుండా క్రమశిక్షణతో అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా వికాసం సాధ్యమవుతుందని, తద్వారా వారు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కె. రామకృష్ణ అన్నారు. శుక్రవారం కళాశాల ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సందేశాన్నిచ్చారు. స్వయం ప్రతిపత్తి సాధించిన తరువాత కళాశాల జగిత్యాల జిల్లా డిగ్రీ ప్రవేశాలలో మొదటి స్థానంలో నిలిచిందని, ఇటీవలే విడుదల చేసిన ద్వితీయ సెమిస్టర్ పరీక్షలలో ఉత్తమమైనటువంటి ఫలితాలను సాధించిందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఉత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరలోనే కళాశాలకు ఏకరూప దుస్తులు (యూనిఫాం), బేసిక్ బ్యూటీషియన్ కోర్స్



సర్టిఫికెట్ కోర్సుని ప్రవేశపడతామన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులందరికీ కళాశాలకు స్వాగతం పలికారు. అంతర్గత విద్యా నాణ్యత హామీ విభాగం,ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ పక్షాన సమన్వయకురాలు డా.యన్.వాసవి నిర్వహించిన ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు జి చంద్రయ్య, అకాడమిక్ సమన్వయాధికారి జి. రామచంద్రం, స్వయం ప్రతిపత్తి పరీక్ష విభాగం అదనపు నియంత్రణ అధికారి డాక్టర్ వాసాల వర ప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ సంగీత తదితరులు అటానమస్ కళాశాలలో గల ప్రత్యేకతలను వివరిస్తూ, ఇంటర్మీడియట్ విద్యకు, డిగ్రీ కళాశాల విద్యకు గల ముఖ్యమైన తేడాలను తెలిపారు. క్లాస్ రూమ్ తరగతులతో పాటు వివిధ నైపుణ్యాలను పెంపొందించే జాతీయ సేవ పథకం, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, లైబ్రరీ, జిజ్ఞాస తదితర అదనపు నైపుణ్య శిక్షణ కార్యక్రమాల సదుపాయాల గురించి వివరించారు. అంతే కాకుండా పరీక్ష విభాగం వారు కళాశాలలో నిర్వహించే వివిధ ఇంటర్నల్, సెమిస్టర్ పరీక్షల కనీస ఉత్తీర్ణత వివరాలు, గత సంవత్సరం కళాశాల ప్లేస్మెంట్ విభాగం ద్వారా క్యాంపస్ ప్లేస్మెంట్ లలో ఐఫోన్ సంస్థలో 62 మందికి వచ్చిన ఉద్యోగ అవకాశాలను గురించి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టి.యస్. కె.సి. సమన్వయకులు జి.నీరజ, అధ్యాపకులు ఎంఎ రహీమ్, ఎస్. మల్లికార్జున్, డాక్టర్ జమున, సత్యం, సుజాత, సునీత, జ్యోత్స్న, సంగీత, సుస్మిత, మల్లేశం, ఖాసిం అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

## - వామపక్ష విద్యార్థి సంఘాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జూలై 23 న విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి అని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. శుక్రవారం ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రజినీకాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలిక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బందు జయప్రదం చేయాలని కోరడం జరిగింది. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది.





కేసీఆర్‌ను గద్దేదించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్‌ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు కో కన్వీనర్ చంద్,రాకేష్ ప్రేమ్ కుమార్ రహీమ్ రామచంద్ర సంజయ్ విగ్నేష్ శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### - పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలంలోని కేజీబీవీ ధరూర్ క్యాంప్ వీక్లీ బజార్ పురాని పేట్, మోతే, గోపాలరావుపేట్, కొత్తవాడ, కజీపూర్, పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీలో ఉపాధ్యాయులు ప్రధానంగా ఎదుర్కొంటున్న మినిమం టైమ్ స్కేల్, కేర్ టేకర్ నియామకాలు, సమ్మె కాలానికి వేతనం, వ్యాయామ ఉపాధ్యాయులకు సిఆర్టిలతో సమానంగా వేతనాలు ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. గతంలో కేజీబీవీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న కొన్ని సమస్యలను పిఆర్టియు టిఎస్ ద్వారానే సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి, పద్మ, మహిళ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ ఉపాధ్యక్షురాలు చందన, రాష్ట్ర కార్యదర్శులు ప్రభాకర్, అనుజ, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, సుజ్ఞాత ప్రవీణ్ షఫీ రమేష్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు మూలస్తంభాలు

### - సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యం కల వ్యవస్థ జర్నలిజం రంగం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో టి.యు.డబ్ల్యు జె(ఐజేయు)ఎన్నికల్లో విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి బెంజెక్కి సంపూర్ణ చారి,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదరలీ,సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్,కోరేపు రాజ్ కుమార్,చింత నరేష్,టిన్యూస్ మనోజ్, మహిళాజర్నలిస్టు సాకేత తదితరులను సన్మానించి వారి సేవలను హరి అశోక్ కుమార్ కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని,జర్నలిస్టులకు ఆరోగ్యపథకాన్ని ప్రవేశ పెట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.తమ అసోసియేషన్ జర్నలిస్టులను సన్మానించిన సీనియర్ సిటీజేన్స్ సంఘం అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,యూసుఫ్,యాకూబ్ హుస్సేన్,కస్తూరి శ్రీమంజరి,గంగాజలజ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లా ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని అన్ని గ్రామాలను కలుపుకొని. 100 మంది లబ్ధిదారులకు గ్రామాల వారిగా ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే సంజయ్అందజేశారు జరిగిందని కోరుట్ల మండలం పార్టీ ఉపాధ్యక్షుడు తాజా మాజీ సర్పంచ్ అంజయ్య తెలియజేశారు. ఇదే క్రమంలో కల్లూరు గ్రామానికి చెందిన. శ్రీరామ్, వెంకటేష్, సంకె శ్రీనివాస్, మహీం సుల్తానా బేగం, అందజేసినట్లు నారాయణ పార్టీ అధ్యక్షులు దారిశగటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తాండ్రియాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన ఆకస్మికంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఆనంతరం అదే గ్రామంలోని పల్లె ప్రకృతి వనం ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల తహసీల్దారు వినోద్ కుమార్, ఎంపిడివో శంకర్, ఎంపివో రాజ శేఖర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ నాగేష్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**సూర్య కోరుట్ల రూరల్**

పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మూడువేల ఆరు వందల డెబ్బై రూపాయలనురూపాయలు, ఏడు మొబైల్ ఫోన్స్, ఏడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## మద్దుట్లలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ సందర్భంగా నాయకులు

**సూర్య మల్యాల**



స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాక సమావేశంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మద్దుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మండల కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ వెల్మ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేపడుతున్న అభివృద్ధి పనులు పార్టీల అతీతంగా చేపట్టారని అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. పేద వారికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు విద్యుత్ 200 యూనిట్ ఉచితంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే సిలిండర్ రైతు రుణమాఫీ రైతు భరోసా సన్నబియ్యం పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నల్గొండ సురేష్, భూమన్న మహిపాల్ రావు, రవి గౌడ్, లచ్చన్న, తిరుపతి రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవితా కేంద్రాలకు పంపాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్**

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను జిల్లాలో ఉన్న వివిధ భవిత కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. ముఖరంపురలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న 38 మంది పిల్లల తల్లిదండ్రులకు టిఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలీం కో సంస్థ ద్వారా గతంలో ప్రత్యేక అవసరాలు ఉన్న భవితా కేంద్రంలోని విద్యార్థుల





కోసం క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఇందులో పిల్లల మానసిక స్థితిని బట్టి వారికి అవసరమైన లెర్నింగ్ మెటీరియల్ ఏమిటన్నది గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అవసరాలున్న 38 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1485 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉండగా కొంతమందిని మాత్రమే భవిత కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. భవిత కేంద్రాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు వివిధ పద్ధతుల ద్వారా బోధిస్తారని అన్నారు. దీనివల్ల మానసిక దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రతినెలా కొంత ఆర్థిక సహాయం కూడా అందుతుందని, అందువల్ల ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను ఈ కేంద్రాలకు పంపించాలని కోరారు. వారి బాధ్యతను ప్రభుత్వం కూడా తీసుకుంటుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన వారిలో చాలామందికి పరిపూర్ణత వచ్చిందని అన్నారు. వీలైనంత మేర మేనరిక వివాహాలు చేసుకోవద్దని, గర్భిణీగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ స్కాన్ ద్వారా పుట్టబోయే శిశువుల లోపాలను గుర్తించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, జిల్లా బాలికల అబివృద్ధి అధికారి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా జిల్లా స్థాయి అధికారులతో ఆధార్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు జన్మించినప్పుడు వెంటనే సంబంధిత అసుపత్రి వారి ద్వారా జనన దృవీకరణ పత్రం తీసుకోవాలని, అనుప్పత్రులలో పిల్లలకు టీకాలు వేసే సందర్భంలో ఆధార్ ద్వారా ఎన్రోల్మెంట్ ను ప్రోత్సహించాలని




తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఆధార్ లేనట్లయితే నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మీ-సేవ కేంద్రాలలో జనన దృవీకరణ పత్రం ఆ సమయంలోనే ఆధార్ కార్డు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల ద్వారా 65 ఆధార్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ నెల వయస్సు కంటే ఎక్కువగా ఉన్న పిల్లలు 52 వేలు,15 సం.లు పైబడి 81 వేలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు కొరకు దరఖాస్తు. చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా మారాలని, డూప్లికేట్ క్రింద తిరస్కరించబడిన వాటిని యు.ఐ.డి.ఎ.ఐ.కు సిఫారసు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో మెగా శిబిరాలు నిర్వహించి జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, డిఆర్డిఓ రఘువరన్, అధికారి నరేష్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డిడబ్ల్యు నరేష్, వివిధ శాఖల జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కట్టుబడే కొత్త రేషన్ కార్డుల పంపిణీ...

## - మానకొండూరు ఎమ్మెల్యే డా. సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్**

అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ కల్పన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్లో మండలంలోని మానకొండూర్,అన్నారం, ఈదులగట్టెపల్లి, ముంజంపల్లి గ్రామాల సంబంధించిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే కాకుండా నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం



కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలకులు దోచుకో,దాచుకో చందంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయలేని అనేక సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లోనే చేసి చూపించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవసరమైన రేషన్ కార్డులను పదేళ్ల కాలంలో ఇవ్వకుండా బీఆర్ఎస్ పాలకులు ప్రజలకు అన్యాయం చేశారన్నారు. ఎంతో ప్రాధాన్యతను గుర్తించే రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మానకొండూర్ తహసీల్దార్ కె. విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేచర్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపెల్లి పట్టణంలోని నేచర్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు బోనాలు ఎత్తుకొని సాంప్రదాయ నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతంను క్లాప్ కొట్టి ప్రారంభించిన కేంద్రమంత్రి

**సూర్య కరీంనగర్**



సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న "ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతంను శుక్రవారం రోజున కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు,బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, డాక్టర్ పి కిషన్, డైరెక్టర్ అక్కెన భాస్కర్, కొరియోగ్రాఫర్ శ్రీనివాస్ కార్పొరేటర్ బండరమణ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, దుబాయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భగవతి పాఠశాలలో బోనాల సంబరాలు

**సూర్య కరీంనగర్**



భగవతి పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చక్కని సంప్రదాయ దుస్తులతో, తలపై బోనాలతో పోతురాజులు వెంట రాగా ఊరేగింపుగా వెళ్ళారు. విద్యార్థులు బోనాల విశిష్టతను, సాంస్కృతిక, చారిత్రక నేపథ్యమును వివరించారు. అంతే కాదు వాతావరణ మార్పుల వలన వచ్చే వ్యాధుల నుండి రక్షించడానికి దైవానికి, వైద్యానికి ఉన్న సంబంధం కూడా చక్కగా వివరించారు. మట్టి కుండ, పసుపు, వేపాకు ఎలా ఔషధాలుగా ఉపయోగపడతాయో వివరించారు. విద్యార్థులు తమ చక్కని నృత్యాలతో అందరినీ అలరించారు. చివరగా కో-ఆర్డినేటర్స్ పి.రామ్మోహన్ రావు, కళావతి విద్యార్థులకు సందేశాన్నిస్తూ బోనాల ప్రాముఖ్యతను వివరించారు. నృత్యాలతో అలరించిన విద్యార్థులను ప్రశంసించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



# కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పరేడ్, వాహనాల జాబితా, రికార్డులు, సీసీటీఎన్ఎస్ తదితర అంశాలను సమీక్షించారు. విధుల్లో నైపుణ్యం కోసం సిబ్బంది సాంకేతిక అప్లికేషన్లపై పట్టు సాధించాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరించాలని ఆదేశించారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిఘా ముమ్మరం చేయాలని సూచించారు. స్టేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన కమీషనర్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటస్వామి, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు సాంబమూర్తి, లక్ష్మారెడ్డి, తాంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణవ్ బాబును కలిసిన పోతిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్‌ను శుక్రవారం పోతిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు కలిసి నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయానికి నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ విషయంపై తప్పకుండా సహాయం అందిస్తానని తెలపడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంజారా అనూష సతీష్ గౌడ్, చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో ఎగిసిన అసమ్మతి సెగ

## - పోటా పోటీలుగా ఈటల, బండి వర్గాల సమావేశాలు
## - పార్టీలో నిరాదరణ, అవమానాలపై ఆగ్రహం
## - నేడు హైదరాబాద్‌కు ఈటల వర్గం

**సూర్య, హుజురాబాద్**

ఇంతకాలం హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీలో నివురు గప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి సెగ ఒక్కసారిగా పైకి ఎగిసింది. ఒకవైపు ఈటల వర్గం నాయకుల రహస్య సమావేశాలు, మరోవైపు బండి సంజయ్ వర్గం సమావేశాలు శుక్రవారం నియోజకవర్గంలో జరుగుతుండడంతో హుజురాబాద్ బిజెపిలో ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి పార్టీలో తమను రెండవ శ్రేణి కార్యకర్తలుగా పరిగణిస్తూ, అవమానిస్తూ తమకు పదవులు రాకుండా చూస్తున్న బండి సంజయ్ వర్గం నాయకుల చర్యలతో ఛాప కింద నీరుల ఉన్న ఈటల వర్గం నాయకుల అసమ్మతి ఒక్కసారిగా ఎగిసి పడింది. గురువారం హుజురాబాద్ లో జరిగిన బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం అగ్నికి ఆద్యం పోసినట్లుగా తయారైంది. ఈటల వర్గం ఎన్నో రోజులుగా తమను పార్టీలో చిన్నతనంగా చూస్తున్నారని, అధిష్టానానికి ఈటల రాజేందర్ కు విన్నవిస్తూనే ఉంది. పత్రికల్లో కూడా వార్తలు వచ్చాయి. అయినప్పటికి బండి సంజయ్ వర్గం మాత్రం ఈటల వర్గం నాయకులను చులకనగా చూడడం మానలేదు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఈటల వర్గానికి చెందిన పలువురు నాయకులకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదు. ఒక మంచి కార్యక్రమం పార్టీ ద్వారా జరుగుతుంటే దానిని పది మందికి తెలియజేయడం వల్ల పార్టీకి మైలేజ్ వచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి తోడ్పడుతుందని, ఈటల వర్గం భావించగా బండి సంజయ్ వర్గం మాత్రం వారిని లెక్కలోకి తీసుకోలేదు. గురువారం జరిగిన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జి ఈటల రాజేందర్ ఫోటోలు పెట్టకపోవడం పట్ల ఈటల అభిమానులు బండి సంజయ్ వర్గం నాయకులతో వాగ్వాదానికి దిగారు. ఈటలను ఎందుకు కావాలని తక్కువ చేస్తున్నారు, ఆయన వల్లనే కదా హుజురాబాద్ లో బిజెపికి ఓట్ల శాతం పెరిగింది. మరి ఫ్లెక్సీలో ఫోటో పెట్టడానికి మీకున్న అభ్యంతరం ఏమిటని కొంత మంది నాయకులు బండి సంజయ్ వర్గం నాయకులతో వాదనకు దిగారు. మీరు మీ ఫ్లెక్సీలలో ఈటల ఫోటో పెట్టకపోయినా మేము తయారు చేసే ఫ్లెక్సీలలో ఈటల ఫోటో పెట్టుకుంటామని చెప్పి మరి ఈటల ఫోటోలతో హుజురాబాద్ లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇది ఇట్లా ఉండగానే గురువారం జరిగిన ప్రెస్ మీట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రూపులు కడితే టిక్కెట్లు రావు అని స్పష్టం చేయడంతో తమకు రాబోయే ఎన్నికల్లో టికెట్ల విషయంలో మొండి చెయ్యి లభిస్తుందని ఈటల వర్గం నాయకులు అర్థం చేసుకొని ఇక బిజెపిలో రెండవ శ్రేణి నాయకులుగా ఉండడం ఎందుకు తమకు గుర్తింపు లేని చోట పని చేసిన వృధానే అని నిర్ణయానికి వచ్చేశారు. గత నాలుగు, ఐదు రోజుల క్రితం జమ్మికుంట, కమలాపూర్ మండలాల్లో ఈటల వర్గం నాయకులు రహస్యంగా సమావేశం జరిగింది. తమకు జరిగిన అన్యాయాలను, అవమానాలపై కేకలు పెట్టుకున్నారు. శుక్రవారం హుజురాబాద్, వీణవంకలలో ఈటల అభిమానులు రహస్య సమావేశాలు జరిపారు. వారు రహస్య సమావేశాలు జరుగుతున్న తీరును బండి సంజయ్ నాయకులు గమనిస్తూనే ఉన్నారు. ఆ సమావేశాలకు ఎవరెవరు వెళ్తున్నారు, ఏం మాట్లాడుతున్నారనేది ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. దీనికి విరుగుడుగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్‌లో మొదట సమావేశం పెట్టాలనుకున్న హుజురాబాద్ పార్టీలో ఉద్రిక్త వాతావరణం ఉండడం వల్ల సమావేశ స్థలాన్ని జమ్మికుంట కు మార్చారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షుని వ్యవహార శైలిని ఎండగట్టారు. తమనెందుకు దూరం పెడుతున్నారని, తాము కూడా పార్టీలో మొదటి నుండి ఉంటున్నాము, అయినప్పటికి సమాచారం ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వాగ్వాదానికి దిగారు. ఈటల రాజేందర్ ను పిలిస్తే తప్పేంటని, ఆయన ఫోటో పెడితే ఏం జరుగుతుందని, పార్టీకి నష్టం లేనప్పుడు ఫోటో పెట్టడం వల్ల ఏమైనా ఇబ్బంది ఉందా అని పలువురు ప్రశ్నించినట్లు తెలుస్తుంది. ఈ సమావేశం పెట్టిన ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఎందుకు దాచిపెడతారని, కనీసం విలేకరులతో ఎప్పుడైనా ఆయన మాట్లాడారని, జిల్లా అధ్యక్షుడి తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయం నడుచుకోవాలి తప్ప బిజెపిలో వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని, పార్టీకె ప్రాధాన్యత ఉంటుందని జిల్లా అధ్యక్షులు కార్యకర్తలకు వివరించారని తెలిసింది. అందరిని కలుపుకొని ముందుకు వెళ్దామని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించి హుజురాబాద్ లో కాషాయం జెండా ఎగుర వేద్దామని కార్యకర్తలకు నచ్చజెప్పినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈటల వర్గం నాయకుల ఆగ్రహం ఇంకా చల్లారలేదని తెలుస్తుంది. హుజురాబాద్ నియోజకవర్గం నుండి శనివారం సుమారు 300 వాహనాల్లో హైదరాబాద్ కు తరలి వెళ్తున్నట్లు ఈటల వర్గం నాయకులు స్పష్టం చేశారు. తమ భవిష్యత్తు అక్కడే నిర్ణయించుకుంటామని వారు కుండబద్దలు కొడుతున్నారు. ఈ పరిస్థితులు ఎటు దారితీస్తాయోనని, పార్టీ కి నష్టం జరుగుతుందని కరడుగట్టిన కాషాయ సైనికులు మదన పడుతున్నారు. మిగతా పార్టీల మాదిరిగా బిజెపిలో వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని, అది గుర్తుంచుకోవాలని వారు కోరుతున్నాను.

# అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

## - కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ - మహిళల ఆర్థిక సాధికారతకు కట్టుబడి ఉన్నాం
## - మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**

అర్హులైన ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ నిరంతర ప్రక్రియ అని మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి రైతు వేదికలో పర్లపల్లి, నల్లగొండ మొగిలిపాలెం, పొలంపల్లి గ్రామాల ప్రజలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉత్తర్వు కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటివి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని అన్నారు. ఏకకాలంలో రూ. 9వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని, రాష్ట్రంలో సుమారు 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాలలో వివాహమైన మహిళలు, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డుల్లో పేరు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని వివరించారు. మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారి ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టి




విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపారం చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తోందని, తద్వారా వారు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 150 స్వయం సహాయక సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 78 వేలకు పైగా రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# కరీంనగర్ పోలీస్ శాఖలో విషాదం

## - డీఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి
## - డీఎస్పీ మహేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన సీపీ గౌస్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ పోలీస్ శిక్షణా కేంద్రంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మహేష్ (56) గుండెపోటుతో శుక్రవారం కన్నుమూశారు. ప్రస్తుత హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త అయిన మహేష్ మృతి పట్ల పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. హుజురాబాద్‌లో తన భార్య ఏసీపీ మాధవి వద్ద ఉన్న మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆయన్ను హుజురాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారి ంచారు. ఈ ఘటనతో ఏసీపీ మాధవితో పాటు కుటుంబ సభ్యులు, పోలీస్ ఉన్నతాధికారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఎస్సైగా వృత్తిని ప్రారంభి ంచిన మహేష్, తన సతీమణి మాధవితో కలిసి ఒకేసారి సీఐగా, ఆపై డీఎస్పీగా పదోన్నతులు పొందారు. ఫ్రెండ్లీ పోలీస్ అధికారిగా ప్రజల మన్ననలు పొందిన ఆయన సేవలు అమోఘం. డీఎస్పీ మహేష్ మృతి పట్ల కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఐపీఎస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఏసీపీ మాధవిని ఓదార్చారు.

**- డీఎస్పీ మహేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన సీపీ గౌస్ ఆలం**

శుక్రవారం గుండెపోటుతో మరణించిన డీఎస్పీ మహేష్ పార్థివ దేహానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ నివాళులర్పించారు. కరీంనగర్‌లోని కట్టరాంపూర్‌లో ఉన్న మహేష్ నివాసానికి చేరుకున్న సీపీ గౌస్ ఆలం, పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో ఉన్న ఏసీపీ మాధవికి, ఆమె కుమారులకు ధైర్యం చెప్పారు. కమీషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# అధికారులూ.. ఇటు' కేసీ' చూడండి

**సూర్య,ముస్తాబాద్**



ఇక్కడ కనిపిస్తున్న చిత్రం ముస్తాబాద్ మండలంలోని మానేరు కుడి కెనాల్ దుస్థితికి నిదర్శనం. కాల్వ పొడవునా పిచ్చి మొక్కలు పెరిగాయి. అక్కడక్కడ చెత్త,చెదారంతో నిండి ఉంది. ఇది ఖరీఫ్ సీజన్,కాలువ గుండా నీరు ప్రవహించే సమయం. ఇలాంటి తరుణంలో రైతంగానికి కీలకంగా మారిన కాలువను ఎవరు పట్టించుకోకపోవడం దారుణం. అధికారులు కాస్త ఇటూ'కేసీ' చూడండని రైతులు -కోరుతున్నారు.

**- సూర్య రిపోర్టర్,ముస్తాబాద్**

# రోడ్డు ప్రమాద కేసులో దోషికి 6 నెలల శిక్ష

**సూర్య కరీంనగర్**

2016లో బొమ్మకల్ వద్ద రోడ్ దాటుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో దెబ్బట కృష్ణమోహన్ మృతిచెందిన కేసులో నేరం చేసిన వ్యక్తికి ఆరు నెలల కఠిన శిక్ష విధించబడింది. దోషి తోట శంకరయ్యను న్యాయస్థానం శిక్షించేందుకు కరీంనగర్ రూరల్ పోలీసులు గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సాక్ష్యాధారాలను సమర్ధవంతంగా ప్రవేశ్ెట్టారు. II అడిషనల్ జేఎంఎఫ్‌సీ కోర్టు జడ్జి జె. వెంకట సత్య రాజకిరణ్ శిక్ష ఖరారు చేశారు. కేసు విజయవంతంగా కొనసాగించిన సిబ్బంది ఆర్. పరమేశ్వర్, కోర్ట్ కానిస్టేబుల్‌లను ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడి అభినందించారు.

# మద్యం ఏరులు..బెల్ట్ బారులు

## - విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు - వేల పాల లేకుండా విక్రయాలు
## - వీధి వీధి నా బెల్ట్ షాపులు - మద్యం మత్తులో జోగుతున్న యువత

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలోని బెల్ట్ షాపుల దందా బహిరంగంగా యదేచ్ఛగా సాగుతోంది. ప్రాథమిక వైద్యానికి దూరంగా ఉన్న పల్లెలు ఉన్నాయేమో కానీ.. చీప్ లిక్కర్ దొరకని ఊరు లేదు.అధికారులతో పాటు అందరికీ తెలిసిన వాస్తవం. కొన్ని పలెల్లో అయితే పండగలు, ప్రత్యేక సమయాల్లో మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారికి అండగా ఉండే అధికారుల జేబుల్లో కాసులు కురుస్తుంటే మద్యానికి బానిసైన వారి బతుకులు మాత్రం ఆగమవుతున్నాయి.మండలంలో ప్రభుత్వం అనుమతి పొందిన మూడు మద్యం షాపులు వీటికి తోడు అనాధికారంగా నిర్వహించే బెల్టు షోపెల్లో ఎనీ టైం మందు అందుబాటులో ఉంటుంది. ఫుల్లుగా మద్యం తాగిన మందుబాబులు ఎటు వెళ్లాలో తెలియక రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో మద్యం మత్తులో పడి దొర్లుతున్నారు.గుడుంబా,నాటు సారా పై



ప్రభుత్వం ఉక్కు పాదం మోపడంతో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా పెరిగాయి. మండలంలోని బెల్ట్ షాపుల్లో నెలకు లక్షల్లో వ్యాపారం జరుగుతుంది.

**- అదనపు వసూలు..**

ఒక్కొక్క బాటిల్ పై ఎమ్మార్పీ కంటే 20 నుంచి 50 రూపాయలు వసూలు చేస్తున్నారు.ఇదేమిటని ప్రశ్నిస్తే మామూలు ఎలా ఇవ్వాలి,మేము ఎలా బతకాలి అని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఆశ్చర్యం ఏమిటంటే గతంలో సారా విక్రయాలకు పేరు గావించిన తండాల్లో సైతం బెల్ట్ షాపులు రాజ్యమేలుతున్నాయి. అధికారులు మాత్రం అక్కడక్కడ తూతూ దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**- యువత పెడదోవ..**

యదేచ్ఛగా విక్రయాలతో మండలంలోని యువత మద్యానికి బానిసవుతున్నారనే ఆందోళన వ్యక్తం అవుతుంది.దీంతో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని మహిళ సంఘాలు అంటున్నాయి.రోడ్లను ఆనుకొని మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. దీంతో అటుగా వెళుతున్న వాహనచోదకులు,మహిళలు,పిల్లలు ఇబ్బంది పడుతున్నారు.

**- బెల్టు షాపులను అడ్డుకోవాలి..**

మండలంలో ఏ సందులో చూసిన బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.షాపులు ,హొటల్లు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా వీటిని ఏర్పాటు చేసే సారు. దీంతో మందు బాబులకు షాపులకు వెళ్లి తాగాల్సిన అవసరం లేకుండా అందుబాటులోనే మద్యం దొరుకుతుంది. బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు చోద్యం చూస్తూ ఉండడం విడ్డూరంగా ఉంది.



## హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి రాజీనామా

**సూర్య, వీణవంక**

మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ వర్గాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం అవమానిస్తున్నారంటూ, అణిచివేతకు గురిచేస్తున్నారంటూ హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. జరుగుతున్న ప్రతి కార్యక్రమాల్లో బండి సంజయ్ వర్గానికే పెద్దపీట వేస్తుండడంతో ఈటలతో పాటు పార్టీలోకి వచ్చిన వారు రాజకీయ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిన క్రమంలో గౌతమ్ రెడ్డి రాజీనామా చర్చనీయాంశంగా మారింది. ఈటల వర్గీయులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ టికెట్లు దక్కకుండా చేస్తానని పరోక్షంగా చెప్పడంతో, ఈటల వర్గం నేతలకు కూడా టికెట్లు దక్కుతాయా లేదా అనే సందేహాలతో కలవరపడుతున్న బిజెపి నేతలు వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం రహస్యం మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. తమకున్న సమస్యలను ఒకరికొకరు శనివారం ఉదయం హైదరాబాద్ లోని ఈటల నివాసానికి వెళ్తున్నట్టు సమాచారం.

## రిలే నిరాహార దీక్ష ను సందర్శించిన మైనింగ్ అధికారులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్థులు గత కొద్దిరోజుల నుండి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామస్థులు చేస్తున్నారు. కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టి ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మైనింగ్ టిజిఎండిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, వినయ్ కుమార్ లు హిమ్మత్ నగర్ కు చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు తెలిపి ఈ సమస్యను వెంటనే తీరుస్తానని తెలపడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ గృహాలను త్వరిత గతిన పూర్తి చేయాలి

### - ఎంపిడిఓ చిరంజీవి

**సూర్య,రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని,త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి అన్నారు. రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు,నాయకులతో కలిసి ఇందిరమ్మ గృహాల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు ఎంపీడీవో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీలు,గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## సెస్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వినియోగదారులనిపై ఉంది

### - వినియోగదారుల చైర్మన్ ఎరుకల నారాయణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ సిరిసిల్ల పట్టణ వినియోగ దారుల సమస్యల కోసం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వినియోగ దారులు పలు సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సిరిసిల్ల పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల పట్టణానికి సంబంధించిన విద్యుత్ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో పట్టణానికి సంబంధించిన పలు సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. సెస్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ మనుగడకు సహకరించాల ని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ ఎరికల నారాయణ పిలుపునిచ్చారు. ఇక్కడ ఏ సమస్య ఉన్న అధికారులు వెంటనే స్పందిస్తారని తెలిపారు.మంచి లాభాల బాటలో పనిచేస్తున్న సెస్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వినియోగ దారులపై ఉందని ఆ దిశగా సకాలంలో బిల్లులు చెల్లించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ ఎరుకల నారాయణ,సభ్యులు రామకృష్ణ,మరిపల్లి రాజా గౌడ్,సెస్ ఎండి రామకృష్ణ,సెస్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగా పూర్ గ్రామానికి చెందిన కర్ణకంటి కమలమ్మ, చింతల భాగ్యమ్మలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజి రెడ్డి, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, మేకల ఎల్లారెడ్డి, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కండె మహేందర్, పోతారవేన సతీష్, సాగర్, డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, సలీం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల బోర్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగుల సత్యం తల్లి ఇటీవల మరణించగా,వారి కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు.వీరి వెంట. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యాడి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కోడిపెల్లి ఆంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు లక్ష్మణ్, నాయకులు మల్యాల జలపతి రెడ్డి,బాపరపు వెంకటి, పెంద్రం కాశీరాం,రాజు తదితరులు పాల్గొన్నారు.



## గురుకులాలపై నిర్లక్ష్య ధోరణిని విడనాడాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు పాయిజన్‌కు నిలయా లుగా మారాయని అధికారుల నిర్లక్ష్యంతో ఒక సంఘటన మరువక ముందే మరొక ఘటనలు జరుగుతుండ టం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని బిఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు.గురుకులాల వరుస సంఘటనలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని నేతన్న విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో 90 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని, ఏడాది కాలంలోనే వెయ్యి మందికి పైగా విద్యార్థులు విషాహారం తిని ఆసుపత్రి పాలయ్యారని అన్నారు.గురుకులాలు,కేజీబీవీలు, సోషల్ వెల్ఫేర్,సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజనం పథకంలో ఎక్కడ చూసినా అదే పరిస్థితి కనబడుతుందని,ఆహారం కలుషితం కావడం వలన విద్యార్థుల పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి రావడం సర్వసాధారణం అయిపోయిందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖపై పర్యవేక్షణ లోపంతోనే ఈ సంఘటనలు జరుగుతున్నాయని,ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,ముగ్ధం అనిల్ గౌడ్,అఫ్రోజ్,సాయి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారం కోసం అదనపు ఆహారం తినిపించాలి

### - ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హైమ ది బేగం

**సూర్య - కథలాపూర్**



పిల్లలకు పోషకాహారం కోసం అదనపు ఆహారం తినిపించాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హైమది బేగం సూచించారు. శుక్రవారం ఆమె పెగ్గెర్ల గ్రామంలోని అంగాన్వాడి కేంద్రం - 1 ఉపాధ్యాయురాలు నన్నపు లక్ష్మీ తో కలిసి లై శెట్టి రుద్ర అన్న ప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌ల అదుపులో మాజీ సర్పంచ్‌లు

## - ఇంద్ర పార్క్ వద్ద ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీస్‌లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ధర్నాకు వెళుతున్నరనే సమాచారం మేరకు రామగిరి మండలం మాజీ సర్పంచులను శుక్రవారం తెల్లవారు జామున రామగిరి పోలిసులో అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు నవ్విపోదురు కదా! అనే విధంగా ఉంది. వివరాల్లోకి వెళితే రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల పెండింగ్ బిల్లులు రాక ఎంతోమంది మాజీ సర్పంచులు ఆవేదన గురై ఆత్మహత్య చేసుకున్న చలనం లేని ఈ ప్రభుత్వంనికి కనువిప్పు కలగాలని ధర్నా చేయడం కోసం బయలుదేరుతున్న మమ్ములను అక్రమంగా అరెస్టు చేయడంను మాజీ సర్పంచ్ లు ఖండించారు. కాగ కొందరు స్థానిక ఎన్నికల ప్రచారం కోసం వారి యొక్క స్వార్థ ప్రయోజనాల కోసం మతిభ్రమించి కొందరు స్వార్థ నాయకులు మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లు వచ్చినయని చెప్పి గ్రామాలలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రామగిరి మండల తాజా మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు అడిగినందుకు ఇవ్వకపోగా అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని పెద్దపల్లి జిల్లా సర్పంచుల పోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండవేన ఓదెల యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి గ్రామ సర్పంచుల తోనే సాధ్యమైతది గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం మరి సర్పంచులు గ్రామాన్ని తీర్చిదిద్దే భాగంలో అప్పుచేసి మరి గ్రామాల అభివృద్ధికి తోడ్పడునట్టు అందించిన గ్రామ సర్పంచుల కుటుంబాలు చిన్న భిన్నంగా మారినాయి. మరి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలి స్థానిక సంస్థల మీద ఈ భారత రాజ్యాంగం మీద ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే దానికి నిదర్శనం సర్పంచుల పదవీకాలం అయిపోయి 16 నెలలు గడుస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు అయితలేదని



ఆరోపించారు. మాది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభ్యున్నత కోసమే ఈ ప్రభుత్వం ఏర్పడింది మేము ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాపాలకులం అని గ్రామాలలో సభల్లో ఊకదంపుడు మాటలు మాట్లాడుతుండామే తప్ప చిత్తశుద్ధి లేని అసమర్థత ప్రభుత్వమని ఆరోపించారు. ఎందుకు అంటే గత ప్రభుత్వ ఆయంలో స్థానిక సంస్థలు జరగగా 95% బి ఆర్ఎస్ సర్పంచులకు గెలిచిందని నిర్లక్ష్యంగా సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా వారి కుటుంబాలను చిన్నబినం చేయాలని చూస్తున్నదన్నారు. ఈ ప్రభుత్వానికి రాజ్యాంగ విలువలు తెలియదు పార్లమెంటు, అసెంబ్లీ ,స్థానికే ఎన్నికలు ఏవైనా కూడా వాటి పదవి కాలం ముగిసేసరికే ఎన్నికలు నిర్వహించాలన్న కనీస అవగాహన లేని దద్దమ్మ ప్రభుత్వమని ఆరోపించారు. ఎందుకంటే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే గ్రామాలలో మేము ఇస్తానన్న ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు, విద్యార్థిని, విద్యార్థులకు విద్యా గారెంటీ కార్డులు ఇచ్చి 100 రోజుల్లోనే మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని రైతులకు రుణమాఫీ, రైతు బంధు, రైతు కూలీలకు, వ్యవసాయ కూలీలకు రైతులకు బోనస్ ఇలాంటి బోగస్ మాటలు ఎన్నో మాట్లాడి ఈ ప్రభుత్వం విఫలమైంది. కాబట్టే స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ఈ ప్రభుత్వం భయపడుతుంది. ప్రజలు 16 నెలలోనే ఈ ప్రభుత్వం యొక్క పనితీరు ఈ నాయకుల యొక్క విధానాలకు విసుగెత్తి ఈ ప్రభుత్వాన్ని ఎంత తొందరగా దించేస్తే అంత మంచిదని ప్రజలు భావిస్తున్నారు. కనుక స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తే బి ఆర్ఎస్ నాయకులు ఎక్కువ గెలిచే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాల రిపోర్టుతో ఈ ప్రభుత్వం జంకుతుందని ఆరోపించారు. అందాల పోటీలు నిర్వహించడానికి రూ.200 కోట్లు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించించారు. కానీ ఈ పదహారునెల వ్యవధిలో చాలామంది సర్పంచులు తన జీవితాన్ని అప్పులపాలై కుటుంబాన్ని సాధలేక ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న, ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయితే లేదు ఇది చాలదా ఈ ప్రభుత్వానికి వారి వైఫల్యం చెందరనే దానికి నిదర్శనమన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం బేశజాలకు పోకుండా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ వెంటనే విడుదల చేసి సరైన సమయంలో స్థానిక సంస్థలు నిర్వహించాలని, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, ఈ ప్రభుత్వానికి ఈ గ్రామీణ ప్రాంత ప్రజలపై నిజమైన ప్రేమ అభిమానం ఉంటే స్థానిక సంస్థలు నిర్వీర్యం చేయదని అన్నారు. 16 ,18 నెలలు కడుస్తున్న కూడా పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తారణ చేయలేని అసమర్థత దద్దమ్మ ఈ ప్రభుత్వమని అర్థమవుతుంది. ఇప్పటికైనా మాది గాంధీ ప్రభుత్వం అంటున్న ఈ ప్రభుత్వానికి సూచన చేస్తున్న ఇకనైనా గ్రామాల మీద గ్రామ స్వరాజ్యం గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అంటున్న మీకు స్థానిక సంస్థలు నిర్వహించి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల సర్పంచ్‌ల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పాశం ఓదెలు యాదవ్, తాజా మాజీ సర్పంచులు మైదం కుమార్, అల్లం పద్మ తిరుపతి, బుర్ర పద్మ శంకర్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు జంకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

## - బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన, కొడిమ్యాల మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం కొడిమ్యాల మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆయంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని, ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు. తాజా మాజీ జెడ్పీటీసీ పునుగోటి కృష్ణారావ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతుందని అన్నారు. అందరం సమిష్టికృషితో బిఆర్స్ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు.



# వేదం ఉన్నత పాఠశాలలో బోనాల సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక రాంనగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో తెలంగాణ బోనాల జాతర చాలా ఘనంగా జరిగింది. పాఠశాలలోని చిన్నారులు శివ సత్తులు, పోతరాజులు వేషధారణలో అలరించారు. వేదం పాఠశాల ఆవరణ పండగ వాతావరణంతో కళకళలాడింది. తెలంగాణలో బోనం విశిష్టత గురించి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ వివరించారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఆనవాయితీగా జరుగుతుందని తెలియజేశారు. చిన్నారులు బోనమెత్తుకొని పాఠశాల వీధులలో తిరుగుతూ డప్పు చప్పులతో డీజే సౌండ్స్ తో నృత్యాలు చేస్తూ చూపర్లను ఆకట్టుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన వోడ్నాల మల్లేశం శుక్రవారం గుండెపోటుతో అకాల మరణం చెందడంతో గ్రామంలోని ప్రజలు 52500 రూపాయలు సహాయం చేయడం జరి గింది. మల్లేశం కుటుంబ సభ్యులు సహాయం చేసిన వారికీ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఇట్టి రూపాయలు ఈరోజు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వోడ్నాల అంజయ్య సర్పంచ్ కొలకాని జలందర్ ముదిరాజ్ సంఘము అధ్యక్షులు ల్వెంగలదాస్ మల్లేశం పద్మశాలి సంఘము అధ్యక్షులు, సింగిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కాళ్ళ రమేష్ ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి, అంకం గణేష్ పద్మశాలి సంఘము ప్రధాన కార్యదర్శి, కుంబాల లక్ష్మా రెడ్డి, కొలిపాక పెద్ద నారాయణ, కొలిపాక రత్నాకర్, కొలిపాక అనిల్, ఆడెపు భూమయ్య, ఎనగందుల మురళి అంకం లక్ష్మిరాజం, పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని వేములకుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎచ్ఎంగా పనిచేస్తున్న ఎం.గంగామణి రూ. 40000 తన సొంత ఖర్చులతో పాఠశాలలో సున్నం, డోర్స్‌కి కలర్స్ వేయించి పిల్లలకు బొమ్మలు తదితర సామాగ్రిని అందించారు. పాఠశాల ఆవరణను శుభ్రపరిచి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నిలిచిన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి, పిఎంపి ఉమ్మడి జిల్లా సెక్రటరీ పెంట లింబాద్రి శుక్రవారం పాఠశాల ఆవరణలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం సారంగపాణి, ఎస్సీ కాలనీ స్కూల్ హెచ్ఎం శంకర్, ఎస్ఎంసి చైర్మన్ భవాని, వేముల కుర్తి విడిసి చైర్మన్ గుమ్మల గంగన్న, దేవాలయ కమిటీ చైర్మన్ నాంపల్లి వెంకటాద్రి, లింగం, పుప్పాల నగేష్, బక్కి నవీన్, కోట రామానుజం, మగ్గిడి రవి, బుర్రి ముత్యం, రెడ్డవేణి లక్ష్మినర్సయ్య, బెజ్జరపు శ్రీనివాస్, బెజ్జరపు శ్రీకాంత్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖలో 2.0 నూతన సాంకేతికత...

## - 4 రోజులు పోస్టాఆఫీస్ లో పలు సేవలు నిలిపివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




తపాలా శాఖ నిర్వహణలో ఆధునీకరణ దిశగా మార్పులు తీసుకొస్తున్నారు. పోస్టల్ రంగంలో సురక్షితమైన సేవల కోసం ఆధునాతన సాంకేతిక విధానం అమలుకు రంగం సిద్ధంచేశారు. తపాలా కార్యాలయాల పనితీరు మెరుగుపరిచేందుకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 తో అనేక రకాల సేవలను ఇంటి నుండే సెల్ ఫోన్ ద్వారా సౌలభ్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ నూతన టెక్నాలజీని పెద్దపల్లి జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో ఈనెల 22 నుంచి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెడు తున్న నేపథ్యంలో ఈనెల 18 నుండి 21 వరకు సేవలు నిలిపివేయబడ్డా యి. నూతన సాంకేతికతకు సంబంధించి పెద్దపల్లి డివిజన్ లో 2 హెడ్ పోస్ట్ ఆఫీసులు, 41 సబ్ పోస్ట్ ఆఫీసులు, 332 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినారు. అన్నిసేవలు 22వ తేదీన పున ప్రారంభమవుతాయి.

# బిజెపిలో గ్రూపులు వ్యక్తి పూజ, ఉండవు

## - ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పని పనిచేస్తారు

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**సూర్య జమ్మికుంట**

కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలో గ్రూపులు ఉంటాయి కానీ , భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు ఉండదని, హుజురాబాద్ నియోజకవర్గం బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఎలాంటి గ్రూపులు లేవని , ఇదంతా తప్పుడు ప్రచారమని , పార్టీ శ్రేణులు ఇలాంటి విషయాలను , ప్రచారాలను నమ్మవద్దని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శు క్రవారం జమ్మికుంటలో బిజెపి హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నమ్ముకున్న పార్టీ సిద్ధాంతం కోసం నిస్వార్థంగా, కమిట్మెంట్ తో పనిచేసే నాయకులు , కార్యకర్తలు కోట్లాదిమంది బిజెపిలో ఉన్నారని తెలిపారు. వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో అసలు ఉండవని , ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పనిచేస్తారన్నారు. పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. పార్టీ భావజాలానికి అనుగుణంగా , పార్టీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే వారికి బిజెపిలో తగిన గుర్తింపు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కమిట్మెంట్ తో పనిచేసిన వారికి బిజెపిలో గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పార్టీలో సమచిత స్థానం, పదవులు , పోటీ చేసే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి కి కంచుకోటగా మారిందని, లోగడ జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికతో బిజెపి చరిత్ర సృష్టించిన విషయాన్ని ఎవరు మరిచిపోలేదన్నారు. కార్యకర్తల, నాయకుల సమిష్టి కృషి, కటోర శ్రమతో నాడు అధికార బీఆర్ఎస్ పార్టీ నీ బిజెపి దీటుగా ఎదుర్కొందని తెలిపారు. వందల కోట్లు ఖర్చుపెట్టిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన, కార్యకర్తలు నాయకులను ఎన్నో ఇబ్బందులు పెట్టిన గత కెసిఆర్ ప్రభుత్వానికి బిజెపి చుక్కలు చూపెట్టిందన్నారు. అలాంటి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం గ్రూపు రాజకీయాలనీ తప్పుడు ప్రచారం చేస్తూ , కొంతమంది పార్టీ శ్రేణులను అయోమయానికి, గందరగోళానికి గురిచేయాలని ప్రయత్నించడం అవివేకమన్నారు. హుజురాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గౌతం రెడ్డికి పార్టీ సముచిత స్థానం ఇచ్చిందన్నారు . అనేక పార్టీ ప్రోగ్రామ్ లలో ఇన్చార్జి బాధ్యతలను , ఎన్నికల నిర్వహణలో కన్వీనర్ బాధ్యతలను కూడా గౌతం రెడ్డికి ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గౌతమ్ రెడ్డి రాజీనామా ఆయన వ్యక్తిగత విషయమన్నారు. పార్టీ మాత్రం గౌతమ్ రెడ్డికి సముచిత స్థానం, పదవులు ఇచ్చి గుర్తింపునిచ్చిందన్నారు. వ్యక్తి కోసం పనిచేస్తే పార్టీలో ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు.వర్గాలు గ్రూపులు అంటే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి రాబోయే ఎన్నికల్లో తగిన గుర్తింపు లభిస్తుందని, వారందరికీ పార్టీ టికెట్లు , అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాబోయే స్థానిక స్థానిక సంస్థ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి సత్తా చాటి చెప్పి, కాషాయ జెండా ఎగరవేయడానికి పార్టీ శ్రేణులు అందరూ సమాయత్తం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శులు నర్సింహ రాజు,బింగి కర్నాకర్,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిదులు మసాడి ముత్యం రావు,తుమ్మ శోభన్ బాబు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగూరి సమ్మిరెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు జీడి మల్లేష్,%బాజ% మోర్చ జిల్లా కార్యదర్శి రాకేష్ ఠాకూర్, మహిళ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రామారెడ్డి,మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు,బైరెడ్డి రమణా రెడ్డి,తుర్పాటి రాజు,మాజీ సర్పంచులు రావుల సంపత్, బందారు తిరుపతి మరియు హుజురాబాద్ నియోజక వర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉంది

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భయపడడం లేదని బీసీ రిజర్వేషన్ అమలు చేసేందుకు కసరత్తును చేస్తుంది తప్ప భయపడేటోళ్లు ఎవరూ లేరని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ సిరిసిల్లలో మాట్లాడిన మాటల్ని తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహించేందుకు భయపడుతుందని కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు భయపడా ల్సిన అవసరం ఏమీ లేదన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ కోసం ఎదురుచూస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని అన్నారు.క ామారెడ్డి డిక్లరేషన్ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కసరస్తు చేస్తుందని అన్నారు.అంతే తప్ప భయపడడానికి ఏమీ లేదన్నారు.ఈ విలే కరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య,వైద్య శివప్రసాద్,ఆకునూరు బాల రాజు,ఆడపు చంద్రకళ,ప్రభాకర్,శ్రీకాంత్, సూర్య దేవరాజు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో షుగర్ బోర్డు ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో CBSE మార్గద ర్శకాలు ప్రకారం షుగర్ బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పెంపొందించేందుకు ఈ బోర్డు కీలకమని చెప్పారు.విధ్యార్థులు అధికంగా చక్కెర తీసుకోవడం వల్ల మధుమేహం వంటి అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పుట్టినరోజు వేడుకల్లో చాక్లెట్లు కాకుండా పండ్లు పంచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్‌లో స్టాల్స్‌పై ఆకస్మిక తనిఖీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ బస్ స్టేషన్‌లోని స్టాల్స్, హొటళ్లపై V&SO KR Zone రవీందర్ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రతి స్టాల్ ముందు ఎమ్మార్పీ ధరలు కనిపించేలా ప్రదర్శించాలి. ఎమ్మార్పీ ధరలకే ఉత్పత్తులను విక్రయించాలని వారు హెచ్చరించారు. ఈ తనిఖీలో స్టేషన్ మేనేజర్ సింగ్,అశోక్ రెడ్డి, B.S. రెడ్డి (RHC), రమణ (కానిస్టేబుల్) తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని జాత్రా గ్రౌండ్ ఏరియాకు చెందిన ముక్తికాంత చంద్రశేఖర్ (40) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి చిత్రపటానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పూలు వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట అశోక్,నాగేష్,నాగరాజు,దేవరాజు, శీలం విజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - గంగాధర ఎస్సై వంశీ కృష్ణ

**సూర్య గంగాధర**



మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తం గా ఉండాలని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల,వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను ఆరోగ్యం,జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాలు అమ్మడం కొనడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే విధించే శిక్షలు, ఎన్డీపీసీ చట్టం గురించి వివరించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల,వాటి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మొబైల్ ఫోన్ పాస్వర్డ్స్ గానీ,బ్యాంకు ఖాతాల ,ఓటీపీ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శు క్రవారం ఉదయం పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ రహదారి విస్తరణ లో బాగంగా గుడి సమీపంలోని రోడ్డు వెంట ఉన్న పలు నిర్మాణాలను అధికారులు శుక్రవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేత పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘ భవన నిర్మాణాలకు భూమి పూజ

### - బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్

**సూర్య గంభీరావుపేట**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో గంభీరావుపేట మండలం నర్మాల రజక సంఘం భవనానికి, గంభీరావుపేట మున్నూరు కాపు సంగం బ్యాలెన్స్ వర్క్, సమ ుద్రాలింగాపూర్ ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబో యిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. ఒక్కొక్క సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షల ఎంపీ నిధులు మంజూరయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ సైకిళ్లు పంపిణీ, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి మోడీ కిట్ అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధిదేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శిలు తోట్ల మల్లేష్ యాదవ్ విఘ్నేష్ గౌడ్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి వాజీద్ హుస్సేన్ రాజ్ గౌడ్ తిరుపతి రెడ్డి డా. సత్యనారాయణ రాజిరెడ్డి ఆయా గ్రామాల కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా, వైద్యం, ఉపాధిలో అగ్రగామిగా రామగుండం నగరం

## - రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో రామగుండం నగరం అగ్రగామిగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఇక్కడి శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చెప్పుకొచ్చారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి కాలనీలో మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం నగరంలో స్వచ్ఛదనం-పచ్చదనం తో పాటు విశాలమైన రహదారులతో సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రామగుండం నగరంలో పురపాలక సంఘం తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, ఎన్టీపీసీ సహకారంతో సుమారు పది లక్షల మొక్కలు నాటి అడవిని తలపించేలా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ను



అధికారులతో పాటు ప్రజలు కూడా తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి చంటి బిడ్డల్లాగా సాకాలని సూచించారు. గతంలో చెప్పినట్టుగా సప్తగిరి కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పాఠశాల ప్రిన్సిపల్ కోరిన వెంటనే స్థానికులు, విద్యార్థుల సౌకర్యార్థం వారం రోజుల్లోనే రోడ్డు వేయించామని అన్నారు. సప్తగిరి కాలనీలో భవిష్యత్తులో వరద ముప్పు ఉండకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థ తరపున వన మహోత్సవం కార్యక్రమంలో 4,80,700 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో 1,92,000 మొక్కలు ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు కోరిన మొక్కలను ఉచితంగా అందజేస్తామని అన్నారు. అనంతరం ఎన్టీపీసీ కృష్ణానగర్ లో రూ.2 కోట్ల సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ శంకుస్థాపన చేశారు. ఇంకా ఈ కార్యక్రమా ల్లో మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్, డిఈ షాబాజ్, ఎఇ తేజస్విని, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మెప్మా టిఎంసి మౌనిక, ప్రిన్సిపాల్ రజనీ, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, బాలరాజ్ కుమార్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, వెగోళపు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మెంబర్ షిప్ కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్.జి.టి యూనియన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల మెంబర్ షిప్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర అధ్యక్షులు కర్నేద మైపాల్ రెడ్డి పాల్గొని విద్యారంగంలో వివిధ పాఠశాలల యొక్క సమస్యల గురించి, ఉపాధ్యాయుల సమస్యలు ప్రత్యేకంగా ఎస్.జి.టి ల యొక్క సమస్యల గురించి ప్రస్తావిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్.జి.టి లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు లేకపోవడాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. పదివేల పిఎస్ హెచ్ఎం పోస్టులు సాంక్షన్ చేసి ఎస్.జి.టిలకు ప్రమోషన్ కల్పించాలని, పండిత అగ్రేడేషన్ లో ఎస్.జి.టి లకు జరిగిన నష్టాన్ని లాంగ్వేజ్ పండిట్ల అబ్రిడేషన్ కు ముందున్న 1000 పోస్టులను ఎస్.జి.టిలతో కామన్ సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ న్యాయబద్ధంగా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్ విషయంలో బిఈడి, డిఈడి వారితో కామన్ సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గోన సత్యం, రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆసరాగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు తెలిపారు. మండల కేంద్రంలో దాదాపు 8 మందికి మంజూరైన 3 లక్షల ఒక వెయ్యి రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆదుకుంటుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి, గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, ఎండి రఫిక్, నెవూరి రవీందర్ రెడ్డి, గంట బుచ్చయ్య గౌడ్, చందు, గంట వెంకటేష్, ధ్యాగం నారాయణ, అంజయ్య గౌడ్,షేక్ నవాబ్ , మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బీపేట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలను అభివృద్ధి పనులను సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలను కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం సందర్శించారు. మధుర నగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం యొక్క సౌకర్యాలను, ప్రసవాల నమోదు ను అడిగి తెలుసుకున్నారు, మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సందర్శించి పాఠశాల విద్యార్థులకు అందించుతున్నటువంటి చదువు విద్యార్థులకు భాషా పరిజ్ఞానం, గణితంలో మెలకువలు వంటి బోధనలను ఉపాధ్యాయ ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాలలో ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మల్లాపూర్ లోని అంగడి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు శ్రీమంతాలు, పౌష్టికాహారం పై అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు అన్నప్రసన చేశారు. ప్రతి ఒక్కరిని పలకరిస్తూ క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. శుక్రవారం సభలు సంవత్సరం పూర్తి చేసుకున్నాయ న్నారు. ప్రభుత్వం ద్వారా అందించబ డుతున్న 53 రకాల వైద్య పరీక్షలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అనుపమ, మండల అభివృద్ధి అధికారి ధమ్మని రాము, మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, వ్యవసాయ, ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తక్కల్లపల్లి స్మశాన వాటికలో బోరు బావి నిర్మాణం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తక్కల్లపల్లి గ్రామం లోని స్మశాన వాటికలో శుక్రవారం బోరు బావి నిర్మాణ పనులను మండల బి సి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగంగౌడ్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో నిధులు మంజూరు కాగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు దమ్మ తిరుపతి రెడ్డి, ఎ ఎం సి డైరెక్టర్ విజయ్, కల్లెడ అరుణ్, దమ్మ లింగారెడ్డి, మోహన్ రెడ్డి,రవి, రాజ గంగారాం,రమేశ్,కొమురయ్య తదితరులు ఉన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 12 గ్రామాలకు గాను 26 మంది లబ్ధిదారులకు 10 లక్షల 23 వేల రూపాయల చెక్కులు రావడం జరిగింది. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా జమ్మికుంటలోని వినాయక గార్డెన్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, పంజాల సతీష్, నల్ల కొండల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య, మేకల ఎల్లారెడ్డి, మధుసూదన్, లక్ష్మణ్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, ఓరె%శీ% శ్రీనివాస్, డైరెక్టర్ లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నల్లగొని సతీష్, కిరణ్, పోతరవెన సతీష్, గురు, పానుగంటి మధుకర్, రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూ జే హెచ్ -143 జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కోరుట్ల ప్రతినిధి..**

టియూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ,ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ఆయన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్,కోశాధికారిగా కటుకం రాజేశ్,ఉపాధ్యక్షులుగా కాటం నాగరాజు,నేరెళ్ల సుభాష్,కనుక సంజీవ్,కల్వకొట చంద్ర ప్రకాశ్,అర్గనైజింగ్ సెకరెట్రీలుగా-తోకల పవన్,గంగాధారీ రాజేంధర్,సామల్ల శ్రీనివాస్,బొద్దురి సతీష్,సహాయ కార్యదర్శులుగా యండీ సాజీద్,గంట శ్రీనివాస్,నోముల నర్శింహారెడ్డి,ఎండీ హైమద్,ప్రచార కార్యదర్శులుగా రుద్ర రాంప్రసాద్,శికారి గోపి,సంయుక్త కార్యదర్శులు నాంద్యాడపు శ్రీనివాస్,బెజ్జారపు నవీన్,కార్యవర్గ సభ్యులుగా జిల్లా శ్రీనివాస్,అడేపు ఆశోక్,వేముల పరంధాం,ఎండీ ఫిరోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్,ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు....

## ఆపన్న హస్తం కోసం పేద కుటుంబం ఎదురుచూపు.

### - దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని వినతి.

**సూర్య,రాయికల్**



రెక్కాడితే గానీ,పూట గడవని పరిస్థితి ఆ కుటుంబానిది.ఇంటికి పెద్దదిక్కు అనారోగ్యం పాలై ఆస్పత్రుల వెంట వేలు ఖర్చు కావడంతో ఆ కుటుంబం ఏమి చేయాలో తెలియక దిక్కు తోచని స్థితిలో ఆపన్న హస్తం కోసం ఆ పేద కుటుంబం ఎదురుచూస్తోంది. రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మినారాయణ గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడు తున్నారు.ఆయనకు తక్షణ చికిత్స అవసరమవుతున్నదిగా వైద్యులు సూచించారు. లక్ష్మినారాయణ కుటుంబ పరిస్థితి దీనావస్థలో ఉండడంతో,అవసరమైన మందులు కొనడం,చికిత్స చేయించుకోవడం సాధ్యపడడం లేదు.దీంతో ఆ కుటుంబ సభ్యులు ఆర్థికంగా తమ కుటుంబానికి తోడ్పడాలని మనసున్న ప్రతి ఒక్కరిని.మీరు చూపించే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద ఆధారంగా నిలుస్తుందనీ,మానవతా దృష్టితో ముందుకొచ్చి,బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం చేయాలని దాతలను కోరుతున్నారు.బ్యాంక్ ఖాతా నం: .284710100072837,కానీ పోన్ పే,గూగుల్ పే :9177289967 కొక్కుల విగ్నేష్ నంబర్ కి పంపాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# హుజురాబాద్ లో ఈటల వర్గం ప్రత్యేక సమావేశం



**సూర్య, హుజురాబాద్**

మాజీ మంత్రి, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అభిమానులు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిలో తాము చేరినప్పటి నుండి తమను ఎంపి, కేంద్రమంత్రి బండి సంజయ్ వర్గానికి చెందిన నాయకులు రెండవ శ్రేణి నాయకులుగా పరిగణిస్తున్నారని, ఈటల అభిమానులకు గాని ఈటలతో బిజెపిలో చేరిన నాయకులకు, ప్రజాప్రతినిధులకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం, సమావేశాల సందర్భంగా తమకు ఆహ్వానాలు ఇవ్వకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపికి పెద్దగా ఆదరణ లేని సమయంలో ఈటల రాజేందర్ బిజెపిలో చేరారని, ఈటల రాజేందర్ బిజెపిలో చేరిన తర్వాత నియోజకవర్గంలో అప్పటి వరకు బిజెపికి కేవలం 16 శాతం మాత్రమే ఓట్లు వచ్చేవని, ఈటల చేరిన తర్వాత అది 36 శాతానికి పెరిగిందని, అయినప్పటికి బిజెపిలో ఉన్న బండి సంజయ్ వర్గం వారు తమను ఎదగకుండా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్టీ పదవుల పంపకంలో కూడా హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో ఒక్క మండలంలో కూడా ఈటల అభిమానులకు చోటు దక్కకుండా బండి సంజయ్ వర్గం ప్రయత్నం చేసిందని వారు అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికి తమను బండి సంజయ్ వర్గానికి చెందిన నాయకులు అవమానించడం, తక్కువ చేసి చూడడం ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే పార్టీలో ఉన్న కార్యకర్తలకు ఒకే రకంగా అవకాశాలు ఉండాలి కానీ బిజెపిలో మాత్రం బండి సంజయ్ వర్గానికి రెడ్ కార్పెట్ వేస్తూ తమకు మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హుజురాబాద్ లో జరిగిన బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కూడా తమకు ఆహ్వానం ఇవ్వలేదని వారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గంగాడి కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడలు పోతూ తనకు నచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ ప్రశ్నించే వారిని దృష్టిలో పెట్టుకొని అధిష్టానానికి ఆ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు హుజురాబాద్ వాసి అయినప్పటికి హుజురాబాద్ లో ఏ ఒక్క కార్యక్రమం కూడా పార్టీ పరంగా జరగడం చేయడానికి కేవలం వాట్సాప్ ప్రకటనలు చేయడం తప్ప కనీసం స్థానిక విలేకరులతో కూడా ఆయన మాట్లాడడని అన్నారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ద్వారా పార్టీకి మైలేజీ వస్తుండగా ఆయన మాత్రం అంటి ముట్టనట్లు సమాచారాన్ని కార్యకర్తలకు, విలేకరులకు కూడా ఇవ్వకుండా ఉంటాడని, అందువల్లనే హుజురాబాద్ బిజెపిలో నాయకులు ఉత్సాహంగా ఉండరని వారు అన్నారు. ఎంతో కాలంగా పార్టీలో తమకు నిరాదరణ జరుగుతున్న ఓపిక పట్టామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు బండి సంజయ్ వర్గం మొండి చేయి చూపుతుందని, అందుకే తాము తాడోపేడో తేల్చుకుంటామని వారు అన్నారు. శనివారం వాహనాల్లో హైదరాబాద్ కు తరలి వెళ్లి ఈటల రాజేందర్ ఇంటి వద్ద తమ భవిష్యత్తు గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల బిజెపి ఈటల అభిమానులు పాల్గొన్నారు.



## పేదవాడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు తెలిపారు, ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో 2 లక్షల లోపు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 9 రోజుల్లో 9000 కోట్ల రైతులకు పెట్టుబడి సహాయం క్రింద రైతు భరోసా నిధులు అందించమని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు నిరంతర ప్రక్రియలో అందిస్తున్నాం అని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కే, డి, సి, సి ల్, బి డైరెక్టర్ గుడిమాల్లిఖార్జున్ రెడ్డి,కొండగట్టు ఆలయ డైరెక్టర్ కొండూరి రాజేష్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్,నాయకులు గోల్కొండ రాజు, దుమాల నర్సయ్య, కంచర్ల రవి, చిలువేరీ ప్రసాద్,గుర్రం ప్రవీణ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి, ముమ్మాడి స్వామీ,పాశం కిషన్ రెడ్డి,శ్రీనివాస్, మంద శ్రీనివాస్, సాయి,శ్రీకాంత్, నగేష్,నరేష్, సన్నీ, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి లోకిని

**సూర్య - కథలాపూర్**



విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రమానిక ంలో శుక్రవారం భాగంగా ఇప్ప పల్లి, పోతారం గ్రామాల ప్రాథమిక, పలు తాండల పాఠశాలలను సందర్శి ంచారు. ఈ సందర్భంగా పాఠశా లలను సందర్శించి, మధ్యాహ్న భోజన వంట పాత్రలను,ప్రాథమిక ఎఫ్ ఎల్ ఎన్ ,ఎల్ ఐ పి కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు. ఆనంతరం విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబరిపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు కె కిషన్ రావు,హెచ్ఎంలు నరహరి, శ్రీనివాస్, పరశురాం సుజన్, దివ్య , సి ఆర్ పి లు కృష్ణ ప్రసాద్, హన్మాండ్లు, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షునికి ఘన సన్మానం


**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంకు చెందిన మూగల మారుతి జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా రాయికల్ మండల బీజేపీ నాయకులు మారుతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ,మండల అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,ఆకుల మహేష్ మాట్లాడుతూ స్వర్ణకారులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, స్వర్ణకారుల సమస్యలను ఎప్పటికప్పుడు ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకు వెళ్తామని,వారికి నిత్యం అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్,ఉడుత రవీందర్,సంకోజి మహేష్,పట్టణ ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్,బన్న సంజీవ్,సుంటి గీకర్ రామన్న,బోడుగం శ్రీకాంత్ రెడ్డి,సామల సతీష్,మండల నాయకులు తిప్పిరెడ్డి రాజశేఖర్,తిరుపతి నాయక్, కంటే భూమేష్,బంటి,తోకల శంకర్,సింగని సతీష్,గాజెంగి అశోక్,జోగ గంగరాజం,తోగిటి గోపి, మండలోజి రవి,వెగ్యరపు రమేష్,లింగంపల్లి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాలు

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలను అందంగా అలంకరించి ఆటపాటలతో అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ వాణి వైస్ ప్రిన్సి పాల్ ప్రభాకర్ అధ్యాపకులు ఆంజనేయులు ధర్మపురి శ్రవణ్ ఆదివిష్ణు బిక్షమయ్య శ్రీనివాస్ సూచరణ్ మహేష్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లు తక్షణమే ఆన్ చేయాలి

### - మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్

**సూర్య కరీంనగర్**

నాట్లు వేయడానికి సాగునీరు అవసరం ఉన్న ఈ సమయంలో, కాళేశ్వరం నీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, మేడిగడ్డ బరాజ్ ద్వారా రోజుకు 7%-%8 టీఎంసీల నీరు సముద్రంలోకి పోతున్నా, కన్నెపల్లి పంపుహౌస్‌ను ఆన్ చేయకపోవడం రైతులపై కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. ”కేసీఆర్ పేరు రాకూడదన్న అక్కసుతో నీరు ఆపటం దారుణం” అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మేడిగడ్డ వద్ద 96 మీటర్ల నీటి ప్రవాహం ఉండగా, నీటిని ఎత్తిపోసేందుకు కేవలం 93.5 మీటర్ల ప్రవాహమే చాలని నిపుణులు చెప్తున్నారన్నారు. ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువమానేరు ప్రాజెక్టులు త్వరలోనే వెలవెలబోతున్నా యన్నారు. సాగునీరు అందించకపోతే రైతులకు నష్టాలు తప్పవని హెచ్చరించారు. రైతుల పట్ల రాజకీయ కక్షలు మాని, వెంటనే ఎత్తిపోతలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నేతలు సిద్దం వేణు, ఏనుగు రవీందర్‌రెడ్డి, పోన్నం అనిల్, రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## పారాక్వాట్ నిషేధానికి కేంద్రాన్ని కోరిన వైద్య సంఘాలు

**సూర్య కరీంనగర్**



పారాక్వాట్ అనే ప్రాణాంతక కలుపు మందును దేశవ్యాప్తంగా నిషేధించాలంటూ హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (HRDA), డాక్టర్స్ అగైనెస్ట్ పారాక్వాట్ పాయిజన్ సంస్థలు కేంద్ర హోంసహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించాయి. కేవలం 5 మిల్లీలీటర్ల మోతాదే మరణానికి కారణమయ్యే ఈ రసాయనం విరుగుడు లేని విషం కావడంతో, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులలో ఇది పెద్ద ఎత్తున ప్రాణనష్టానికి దారి తీస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే ఉద్దేశ్యంతో పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని, కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డాతో చర్చిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. సమావేశంలో డాక్టర్లు బండారి రాజ్ కుమార్, గౌతమ్, శరణ్ సాయి పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

ఆషాడ మాసం వేడుకల్లో భాగంగా పట్టణంలోని శ్రీ నారాయణ స్కూల్ లో బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు బోనాలను విద్యార్థులు తలపై పెట్టుకొని పురవీధుల గుండా ఊరగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి బోనాన్ని సమర్పించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల వేషధారణలు చూపారులను ఆకట్టుకున్నాయి.

## దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సదస్సు

### - తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్

**సూర్య కరీంనగర్**

తేదీ 20-7-2025, ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు స్థానిక ఫిలిం భవన్ లో తెలంగాణ రచయితల సంఘం, ఆధ్వర్యంలో మహాకవి దాశరధి శతజయంతి సదస్సు , కవి సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది. అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ సభాధ్యక్షతలో జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యక్తులుగా గున్నం రాజు గిరిజ మనోహర్ , డాక్టర్ తిరునగరి శరత్ చంద్ర గారు అతిథులుగా గడ్డ లక్ష్మణరావు, అన్నాడి గజేంద్ర రెడ్డి, డి.రాజా రామ్మోహన్ శర్మ హాజరవుతారు. కావున కవులందరూ ఒక కవిత లేదా మూడు పద్యాలతో హాజరు కావాలని తెరసం బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య
www.suryaa.com



# పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే లక్ష్యం

**- వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - సుల్తానాబాద్**

పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు కు చెందిన అద్దె భవనంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరంలో ప్రారంభించిన కళాశాలలో మొదటి సంవత్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని,



జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ల సహాయంతో రానున్న రోజుల్లో 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు వారం రోజుల్లోనే గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తును విస్మరించారని ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మెస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం మనదని మన దేశంలో ఉన్న విద్యార్థులు రానున్న రోజుల్లో క్రీడల్లో సైతం రాణించాలని గోల్డ్ మెడల్ సాధించేలా క్రీడాకారులను తయారు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని వారి సహకారంతో విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసే నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్డీవో బి.గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు,వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, , దామోదర్ రావు, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, సత్యం, భూపతిపూర్ జెడ్పీ విద్యాలయం ప్రిన్సిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మురికి కాలువలో పసికందు మృతదేహం

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని రాజ్యలక్ష్మి కమాన్ బోర్డు వద్ద గల మురికి కాలువలో పసికందు మృతదేహాన్ని శుక్రవారం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వివరాలకు వెళ్తే నెలలు నిండని బేబీ ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కాలువలో పడవేయడం, ఆ మృతదేహం కుళ్ళిపోయి ఉన్న దృశ్యాలను చూసిన స్థానికులు అయ్యో పాపం అంటూ ఆందోళనకు గురి కావడం కనిపించింది. ఇటీవల రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో లింగ నిర్ధారణ పరీక్షలు విపరీతంగా పెరిగిపోవడంతో, నెలలు నిండని శిశువులను కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు చిదిమేస్తున్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మురికి కాలువలో శిశువును చూసిన ప్రజలు విచారం, బాధను వ్యక్తం చేయడంతో పాటు మానవత్వం మంటగలిసింది అంటూ కన్నీరు పెట్టుకోవడం కనిపించింది. లింగ నిర్ధారణ అనేది పూర్తిగా చట్ట వ్యతిరేకం అయినప్పటికీ కొంతమంది యదేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత వైద్య అధికారులు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. మురికి కాలువలో శిశువును గుర్తించిన పోలీసులు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ కె.రమేష్ తెలిపారు.



## కోర్టు స్టే ముగిసిన భవనాల తొలగింపు ప్రారంభం

**- రెండు అంచల భద్రతతో కూల్చివేతల ప్రారంభం**

**సూర్య, వేములవాడ**

వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో కోర్టు స్టే ముగిసిన భవనాలను అధికారులు తొలగిస్తున్నారు. వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో 243 మంది నిర్వాసితులుగా అధికారులు గుర్తించారు. హైకోర్టును ఆశ్రయించి స్టే పొందిన 84మందిని మినహాయించి, గత వాటిని గత నెల 16న కూల్చివేతలు ప్రారంభం కాగా, మరో నలుగురికి జూలై 23 వరకు కోర్టులో స్టే ఉండగా వారిని మినహాయించి మిగతా 80 భవనాలను శుక్రవారం అధికారులు కూల్చివేస్తున్నారు. రెండు అంచల భద్రతతో కూల్చివేతలను అధికారులుప్రారంభించారు. ప్రధాన రహదారి విస్తరణలో భారీగా పోలీసులు, అధికారులు పనులు వద్దకు చేరుకున్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కలు నాటలి... పర్యావరణ పరిరక్షణ కాపాడాలి

**- ఎంపీడీఓ జి.లలిత**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటలి...పర్యావరణ పరిరక్షణ కాపాడాలని కమాన్ పూర్ ఎంపీడీఓ జి.లలిత అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మొక్కల పంపిణీ చేసారు. స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించారు. గ్రామంలో మహిళతో భారీ ర్యాలీ నిర్వహించారు ప్రతి మహిళ తమకు తోచిన విధంగా ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎంపీఓ అల్వాల మారుతి,పంచాయతీ కార్యదర్శి అంబటిశంకర్ ,ఏపీఎం శాంతి శైలజ ,కారోబార్ బర్ల భూమయ్య, ఉపాధి హామీ లక్ష్మణ్ ,వీఓఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, మహిళా గ్రూపు సభ్యులు ,గ్రామస్థాయి సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇంద్ర మహిళా శక్తి సంబరాలలో భాగంగా మొక్కల పంపిణీ,స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలం ఎంపీఓ అల్వాల మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్, పంప్ ఆపరేటర్ మేడకొని శ్రీనివాస్, వీఓఏ మహిళా గ్రూపు సభ్యులు,గ్రామస్థాయి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## అక్రమ రిజిస్ట్రేషన్ లపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**సూర్య, చొప్పదండి**

గ్రామాల్లో ఆబాది భూముల రిజిస్ట్రేషన్ లపై కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆబాది భూములకు సంబంధించి తప్పకుండ మోకా పైకి వెళ్లాలని, ప్లింత్ ఏరియా,ప్లాట్ ఏరియా ఎంటర్ చేసి నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే డాకుమెంట్స్ పరిశీలించాలని కార్యదర్శులతో పాటు మండల, డివిజన్ పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కే.కే ఓసీపీ లో డైరెక్టర్(పీ%ఽ%పీ) కొప్పుల వెంకటేశ్వర్లు పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



మందమర్రి డివిజన్ కే.కే ఓ.సీ.పీ పని ప్రదేశాలను డైరెక్టర్(పీ%ఽ%పీ) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించారు. ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షించారు. వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. తదనంతరం కే.కే ఓ.సీ.పీ క్వారీలో పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు.ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు. అదేవిధంగా కే.కే ఓ.సీ.పీలో నిర్మిస్తున్న సి.ఓ.బి ప్లాంటును సందర్శించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేకే%-%01 రైల్వే సైడింగ్, ఆర్%ఽ%ఆర్ ప్రాజెక్టును సందర్శించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. మందమర్రి ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లతో, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, కె.కె ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, గని మేనేజర్ రామరాజు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, సివిల్ ఎస్ ఈ రాము,సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## జే.ఎన్.టీ.యూ కళాశాలలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ యు.ఉమేశ్ కుమార్ శుక్రవారం మంథని జెఎన్ టియు ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించారు. శాతవాహన యూనివర్శటీకి అనుబంధంగా హుస్నాబాద్ లో ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం అవుతున్న తరుణంలో మంథని ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న వసతులు పరిశీలించారు. అకాడమిక్ బ్లాకుతో పాటు ల్యాబ్ లు, లైబ్రరీ, తరగతి గదులు, హాస్టల్ తిలకించారు. అనంతరం కళాశాల ప్రిన్స్ పాల్ బులుసు విష్ణువర్ధన్ తో సమావేశమై సిలబస్, అడ్మిషన్ ప్రక్రియలపై చర్చించారు. వీరి వెంట రిజిస్ట్రార్ జె.రవికుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డి సురేష్, ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో వాహనాల బహిరంగ వేలం ప్రకటన

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పట్టుబడిన, యజమానులు లేని (అన్‌క్లెయిమ్డ్), వదిలివేయబడిన (అబాండన్డ్) మొత్తం 140 వివిధ రకాల వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రకటించింది. ఈ వాహనాలన్నీ ప్రస్తుతం %జుజ%, కరీంనగర్ కమిషనరేట్‌లో భద్రపరచబడ్డాయి.సిటీ పోలీస్ చట్టం–1348 ఎఫ్, సెక్షన్ 40 ప్రకారం అందిన అధికారాలతో ఈ వాహనాలను వేలం వేయనున్నారు.ఈ వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను వేలం బృందం సభ్యులు పి. రమేష్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్–II, ట్రాఫిక్ పి.ఎస్., కరీంనగర్, సెల్ నెం. 8712670758 వద్ద CTC కరీంనగర్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చు. అలాగే, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారిక ఫేస్‌బుక్ పేజీ https://www.facebook.com/cp.karimnagarలో కూడా వివరాలు అందుబాటులో ఉంటాయి.ఈ వాహనాలపై ఏదేని అభ్యంతరం ఉన్నా, లేదా యాజమాన్య/హైపోథికేషన్ హక్కులు ఉన్నా, ఆసక్తిగల వ్యక్తులు ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఆరు (06) నెలల లోపు కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. నిర్ణీత గడువులోగా ఎటువంటి క్లెయిమ్‌లు రాకపోతే, వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ధి చేకూరుస్తున్నాం

## - సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం - వొడితేల ప్రణవ్

**సూర్య జమ్మికుంట**

జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన



18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని, 12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.

**- సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..**

సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ అవుతుందా అని ప్రశ్నించారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద కుర్మపల్లె, రేవెల్లి గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కొట్టె అశోక్, అనుమల్ల సత్యం గ్రామశాఖ అధ్యక్షులు కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్ ల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి



సత్యం దూరదృష్టితో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందు వరసలో ఉంచడమే కాకుండా ప్రత్యేకంగా చొప్పదండి మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు అందించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి కూకట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ కొత్తూరు శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, కూకట్ల బీరయ్య, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, రమణా రెడ్డి, జక్కుల అనిల్ కుమార్, సోమిడి శ్రీనివాస్, కొట్టె చందు,కళ్యాణపు శ్రీనివాస్, జక్కుల జనార్ధన్, బండారి రాజేష్, ఇరుకుల్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న జిల్లా టీ.యూ.డబ్ల్యూ.జే ప్రథమ కార్యవర్గ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా టీ.యూ.డబ్ల్యూ.జే (ఐ.జే. యూ) ప్రథమ కార్యవర్గ సమావేశం ఈ నెల 20న ఆదివారం ఉదయం 10:30 గంటలకు రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని సాయిరాం గార్డెన్ లో నిర్వహించబడుని జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి జ్యోతుల జే.ఆర్ ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు చింతం కిరణ్, మల్యాల రమేష్ తెలిపారు. కార్యవర్గంలో ఉన్న వారందరూ తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు. ఈ సమావేశానికి యూనియన్ జాతీయ కమిటీ సభ్యులు నగునూరి శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అతిథులుగా



హాజరు కానున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె శ్రీనివాస్, మఫీషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ పాల్గొంటారు. ఈ సమావేశంలో అజెండా అంశాలు ఇవే...జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్ల కోసం కార్యాచరణపై చర్చ, జిల్లా కార్యవర్గంలో మిగిలిన పదవుల కూర్పు,ఎథిక్స్ కమిటీ నియామకంతో పాటు,దాడులు నివారణ కమిటీ నియామకం,ఇతర అంశాలు అధ్యక్షుల అనుమతితో చర్చజరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రామగిరి ప్రెస్ క్లబ్ నాయకులు పివి రావు, బుర్ర తిరుపతి, నల్లూరి లింగయ్య, చిందం రమేష్, చిలుకా సురేష్, కాపర్తి వెంకటేష్, ఊట్ల తిరుపతి రెడ్డి, రవీందర్, జీ.కే.రాజు,సూత్రం శ్రీధర్, పోలు మధుకర్,సిద్ధం ప్రదీప్,దాసరి భరత్, కాపర్తి అభిలాష్, అవినాష్, గాజు రఘుపతి తు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగా పూర్ గ్రామానికి చెందిన కర్ణకంటి కమలమ్మ, చింతల భాగ్యమ్మలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజి రెడ్డి, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, మేకల ఎల్లారెడ్డి, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కండె మహేందర్, పోతారవేన సతీష్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల బోర్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగుల సత్యం తల్లి ఇటీవల మరణించగా,వారి కుటుంబాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు.వీరి వెంట. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యాడి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కోడిపెల్లి ఆంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు లక్ష్మణ్, నాయకులు మల్యాల జలపతి రెడ్డి,బాపరపు వెంకటి, పెంద్రం కాశీరాం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమావేశానికి తరలి వెళ్లిన మున్నూరు కాపు నాయకులు

**సూర్య జమ్మికుంట**



కరీంనగర్ జిల్లాలోని మున్నూరు కాపు సామాజిక బంధుత్వాన్ని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణలపై చర్చించేందుకు శుక్రవారం కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో జిల్లా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని 20 గ్రామాల మున్నూరు కాపు సంఘం నాయకులు కదలి వెళ్లారు. ఈ కార్యక్రమంలోమున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ పొనగంటి మల్లయ్య ,సింగిల్ విండో అధ్యక్షుడు పొన్నగంటి సంపత్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూషి శ్రీనివాస్ ,కౌన్సిలర్ పోనగంటి సారంగం, సాయిని రవి, పుప్పాల రాజారావు, జమ్మికుంట ,ఇల్లంద కుంట మండల అధ్యక్షులు తోట లక్ష్మణ్, రమేష్ నాయకులు ఆకుల రాజేందర్, పం తాటి రవిందర్, శెట్టి రాజమౌళి, ఎడ్ల రాజేందర్, చందా మహేందర్, ఏబూషి ఓదెలు, మహిపాల్, కడారి స్వామి, పోనగంటి రవిందర్, జెమినీ సురేష్,పోనగంటి సతీష్, నీరటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ మోడల్ స్కూల్లో హర్ వాయిస్ - పరిచయ్ శిభిరం

**సూర్య, చొప్పదండి**




రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో జూలై 10 నుండి 19 వరకు వాయిస్ -4 సంస్థ వారు పాఠశాల బాలబాలికలకు హర్ వాయిస్-పరిచయ్ శిబిరం ఘనంగా నిర్వహించారు. శిభిరంలో సుమారు 120 మంది బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిఖరంలో బాలికలలో ఆత్మవిశ్వాసం, స్వీయ సంరక్షణ, హక్కులు - భాద్యతలు పై అవగాహన కల్పించారు.బాలికలలో రశోధర్మం, శరీర మార్పులు, గురించి బాలికలకునేర్పించారు.అందం అనేది హృదయపు ఆత్మలోనే ఉంటుంది కాని బాహ్య రూపంలో కాదు అనే సూత్రాన్ని బాలికలు అంగీకరించారు. ఇది బాలికలలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేందుకు తోడ్పడిందన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్మా ట్లాడుతూ ఇలాంటి శిఖరాలు పాఠశాల బాలికల జీవన విధానాన్ని మారుస్తుందన్నారు. వాయిస్ -4 శిబిరం ద్వారా బాలికలు తమలోని నిజమైన శక్తిని గుర్తించ గలరన్నారు. ఇది సాను కూల మార్పుకు సంకేతం అన్నారు.ఈ శిఖరంలో పాల్గొన్న ఒక బాలిక నా హక్కులు, స్వీయ రక్షణ, శరీర మార్పుల గూర్చి సంపూర్ణ అవగాహన కలిగించిందన్నారు. ఈ శిఖరాన్ని ఫేజ్ కో ఆర్డినేటర్ ఐశ్వర్య, క్యాంపు కో ఆర్డినేటర్లు రాజుశ్రు, ప్రవలిక విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.

# ఏసీపీ తండ్రి ఐలయ్య అంత్యక్రియలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ తండ్రి గజ్జి ఐలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా



మంచిర్యాల జిల్లాలోని రసూల్ పల్లె స్వగ్రామంలో అంత్యక్రియల కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు శుక్రవారం పాల్గొన్నారు. ప్రగాఢ సానుభూతితో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తులశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద భాస్కర్, గోగుల రాజు రెడ్డి, మంథని నియోజకవర్గం ఇంచార్జ్ రామగిరి మండల అధ్యక్షులు పరంకుశం శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.